# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 29, డిసెంబర్ 2024 16 పేజీలు




## ఎంపిడిఓ ప్రాంగణంలోని కార్యాలయాల తరలింపు పూర్తి చేయాలి

**బస్సు డిపో ఏర్పాటుకు భూమి అప్పగింతపై అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ**




2లో...

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జనవరి 10లోపు పెద్దపల్లి ఎంపిడిఓ ప్రాంగణంలోని కార్యాలయాల తరలింపు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో బస్సు డిపో ఏర్పాటుకు భూమి అప్పగింతపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.

## పల్లె ప్రకృతిపై పట్టింపేది..?




2 లో..

**పల్లె ప్రకృతి వనాల నిర్వహణ కరువు**

**ప్రకృతి వనాల్లో ఎండిపోతున్న మొక్కలు**

**నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు**

కొనరావుపేట, ప్రభాతవార్త: మండలంలోని బావుసాయిపేట పల్లె ప్రకృతి వనం... వికృత రూపంతో దర్శనమిస్తుంది. అడవుల శాతాన్ని పెంచాలనే సదుద్దేశ్యం... రాష్ట్రాన్ని హరిత తెలంగాణగా మార్చాలన్న లక్ష్యంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి గ్రామానికో పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేసింది. మండలంలోని బావుసాయిపేట గ్రామంలో గత ప్రభుత్వం పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేసి మొక్కల పెంపకం కోసం సుమారు 1.60లక్షల రూపాయల నిధులను మంజూరు చేసింది.

## తల్లీబిడ్డలకు నాణ్యమైన వైద్య సేవలు అందించండి



2లో...

**మాత శిశు ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్,ప్రభాతవార్త: సిబ్బంది సమయపాలన పాటిస్తూ తల్లీ బిడ్డలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రికి వచ్చేవారి వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు.



వివరాలు 16 లో..

## శాంతి భద్రత విషయంలో కఠినంగా వ్యవహరించాలి

- ముందస్తు ప్రణాళికా చర్యలతోనే నేరాల అదుపు
- నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పటిష్ట పోలీస్ బందోబస్త్
- పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలి
- శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం కృషి చేసిన అధికారులు, సిబ్బందికి అభినందనలు

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త: శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో అన్ని పోలీస్ స్టేషన్ల పనితీరుపై, నమోదైన కేసుల పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

## ఏసీబీ వలలో శంకరపట్నం డిప్యూటీ తహసీల్దార్



శంకరపట్నం ప్రభాతవార్త: ఏసీబీ వలలో డిప్యూటీ తహసీల్దార్.. ఆరు వేలు లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులకు చిక్కిన ఓ డిప్యూటీ తహసీల్దార్‌ను శనివారం కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల రెవెన్యూ కార్యాలయంలో చోటుచేసుకుంది.

2 లో..

# తల్లీబిడ్డలకు నాణ్యమైన వైద్య సేవలు అందించండి





మొదటి పేజీ తరువాయి..

ఆస్పత్రిలోని అన్ని విభాగాల్లోని వసతులు పరిశీలించారు. ఆరోగ్యశ్రీ, గైనిక్ వార్డు, ఏఎన్ సీ2, స్కానింగ్ రూమ్, టిఫా స్కానింగ్ రూమ్, ల్యాబ్, లేబర్ రూమ్, ఐసీయూ, ఆపరేషన్ థియేటర్, మెటర్నటీ వార్డులు ఇంక్యుబేటర్ లో ఉండే చిన్నారుల ఎస్ఎన్ సీయూ బ్లాక్ ను సందర్శించారు. ఆయా విభాగాల రిజిస్టర్లు పరిశీలించి అందిస్తున్న వైద్య సేవలు, వార్డుల్లో ఉన్న గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల వివరాలు తెలుసుకున్నారు. ఎంసీపీ కార్డులో అన్ని వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. నెలల వారీగా జరుగుతున్న స్కానింగ్ వివరాలు, ల్యాబ్ పరీక్షల వివరాలు కలెక్టర్ తెలుసుకున్నారు. మెటర్నిటీ వార్డులో బాలింతలతో మాట్లాడారు. వైద్యం మంచిగా అందుతుందా?.. ఏవైనా ఇబ్బందులు ఉంటే చెప్పాలని సూచించారు. చిన్నారులను ఉంచే ఇంక్యుబేటర్ రూమ్ (ఎస్ఎన్ సీయూ బ్లాక్) వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. ప్రసవాల సంఖ్య పెంపునకు చర్యలు తీసుకోవాలన్నారు. హై రిస్క్ గర్భిణీలను కూడా జాయిన్ చేసుకోవాలని సూచించారు. తల్లీ బిడ్డ ఆరోగ్యం ముఖ్యమని, వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరిస్తానని సిబ్బందికి సూచించారు. ఏసీలు అన్నీ పనిచేసేలా చూడాలన్నారు. అవసరమైన మరమ్మత్తులు చేయించుకొని, వైద్య పరికరాలు సమకూర్చుకోవాలన్నారు. అందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తానని ఇంచార్జి ఆర్ఎంవో నవీనకు చెప్పారు. కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ చంద్రశేఖర్, పల్మనాలజిస్ట్ నరేందర్, డాక్టర్లు జ్యోతి, సుహాసిని, నర్సింగ్ సూపరింటేడెంట్ సరిత, తదితరులు ఉన్నారు.

# ప్రకృతి వనంపై పట్టింపేది..?

మొదటి పేజీ తురువాయి..






మండలంలోని బావుసాయిపేట గ్రామంలో గత ప్రభుత్వం పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేసి మొక్కల పెంపకం కోసం సుమారు 1.60లక్షల రూపాయల నిధులను మంజూరు చేసింది. ఈ నిధులతో సుమారు 2వేల మొక్కల ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో పల్లె ప్రకృతి వనాల నిర్వహణ కరువైంది. దీంతో పల్లె ప్రకృతి వనంలో మొక్కలు ఎండిపోయి వికృత రూపంలో దర్శనమిస్తున్నాయి. మండలంలోని ఇంకా కొన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి ఉంది. నిర్వహణ కరువవ్వడంతో ఆయా గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాల్లో మొక్కలు పూర్తిగా ఎండిపోయి పల్లె ప్రకృతి వనాలు కానరాకుండా పోతున్నాయి. పల్లె ప్రకృతి వనాల్లో మొక్కలు ఎండిపోతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో లక్షల రూపాయల ప్రజా ధనం బూడిదలో పోసిన పన్నీరవుతుంది. మొక్కలు ఎండిపోతున్న అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడం పట్ల విమర్శలు వస్తున్నాయి. ప్రజా ధనం వృథా పోతుందంటూ బహిరంగంగానే విమర్శలు చేస్తూ పల్లె ప్రకృతి వనం విషయంలో అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఏసీబీ వలలో శంకరపట్నం డిప్యూటీ తాసిల్దార్

మొదటి పేజీ తురువాయి..

వివరాల్లోకి వెళితే.. శంకరపట్నం మండల రెవెన్యూ కార్యాలయంలో ఇంద్రాల మల్లేశం అనే వ్యక్తి డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ క్రమంలోనే మండలంలోని ఎరుడాపల్లి గ్రామానికి చెందిన కల్వకుంట్ల నవీన్ రావ్ గత కొద్ది రోజుల నుండి తన పని కొరకు తాసిల్దార్ కార్యాలయం తిరుగుతు తనకున్న 2.25 గుంటల భూమిని నాలా కన్వెన్షన్ కొరకు 23 12 2024 రోజున తాసిల్దార్ కార్యాలయానికి వచ్చి డిప్యూటీ తహసిల్దార్ తో నాలా కన్వర్షన్ గురించి మాట్లాడితే డిప్యూటీ తహసీల్దార్ 10 వేల రూపాయలు డిమాండ్ చేశారు రైతు ఆరువేల రూపాయలు ఇస్తానని చెప్పడంతో డిప్యూటీ తాసిల్దారు ఒప్పుకున్నారు సదరు రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. శనివారం రైతు నవీన్ రావ్, రూ.6 వేలు నగదు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని అదుపులోకి తీసుకొని విచారించి అనంతరం ఏసీబీ కోర్టుకు తరలించినట్లు అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ పున్నం చందర్ హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ కానిస్టేబుల్ శ్రీకాంత్ హోం గార్డ్స్ అశోక్ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు



## ఎంపిడిఓ ప్రాంగణంలోని కార్యాలయాల తరలింపు పూర్తి చేయాలి

మొదటి పేజీ తురువాయి..

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లిలో బస్సు డిపో మంజూరైన నేపథ్యంలో స్థలం అప్పగించేందుకు వీలుగా పెద్దపల్లి ఎంపిడిఓ ప్రాంగణంలో ఉన్న కార్యాలయాల తరలింపు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ కార్యాలయాలు, అబ్కారీ శాఖ కార్యాలయం తరలింపునకు ప్రభుత్వ భవనాలలో అనువైన చోటును ఎంపిక చేసుకోవాలని, అవసరమైతే ప్రైవేట్ భవనాలను సైతం ఎంచుకోవాలని, జనవరి 10లోపు కార్యాలయాల తరలింపు ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ పిఆర్ గిరీష్ బాబు, డిఈఓ మాధవి, సంబంధిత అధికారులున్నారు.





## మండల సామాజిక తనిఖీ ప్రజావేదికలో.. ఫీల్డ్ అసిస్టెంట్‌ల నిర్లక్ష్యంపై మండిపడ్డ అధికారులు

**నాటినట్లు వేలల్లో, బతికినవి వందల్లో, రికార్డుల్లో మాయాజాలం**

**తనిఖీలు శూన్యం, మొక్కుబడిగా ఉత్తుత్తిగా మారిన ఉపాధి హామీ శాఖ**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నత్త నడకన నడుస్తూ కోట్లాది రూపాయల ప్రజాధనం వృధా అవుతుందని శనివారం రోజున చిగురుమామిడి మండల ప్రజా పరిషత్ ఆవరణంలో జరిగిన సామాజిక తనిఖీ ప్రజావేదిక సాక్షిగా బట్టబయలు అయింది. గత వారం రోజుల నుండి గ్రామాల్లో తనిఖీ బృందాలు నిర్వహించిన ఉపాధి హామీ పథకానికి సంబంధించిన వివరాలు గ్రామసభ సాక్షిగా ప్రజల నుండి సేకరించి అట్టి నివేదిక రిపోర్టులను మండల స్థాయిలో సామాజిక తనిఖీ అధికారుల సమక్షంలో ప్రజావేదిక సభ నిర్వహించారు. ఈ తనిఖీ ప్రజావేదిక సభలో విస్తుపోయే ఎన్నో నిజాలు తెలిశాయి. సభలో కేవలం అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు తప్ప మిగిలిన కూలీలు, ప్రజలు లేకపోవడం గోప్యంగా సామాజిక తనిఖీ సమావేశం నిర్వహించినట్లు అర్థమైందని, సభకు సంబంధించిన కనీస సమాచారం సైతం తెలుపకుండా గుట్టు చప్పుడు కాకుండా సభను ముగించినట్లు మండల ప్రజలు అంటున్నారు. సభలో గ్రామాల్లో తనిఖీలు నిర్వహించిన బృందం ఫీల్డ్ అసిస్టెంట్‌ల నిర్లక్ష్య ధోరణీ, తప్పుల తడకగా రికార్డులు, విధి నిర్వహణలో కొట్టొచ్చిన నిర్లక్ష్యం వంటి అంశాలను అధికారుల ముందు ఉంచారు. రికార్డులో ఉన్నట్లు చూపిన మొక్కలు సజీవంగా లేవని, కూలీల సంతకాలు లేకుండానే పేమెంట్లు జరిగినవని, తనిఖీ బృందానికి కావల్సిన, అడిగిన రికార్డులు పూర్థి స్థాయిలో ఇవ్వలేదని, జాబ్ కార్డులు అప్రువల్ కాకముందే పనిచేయించుకొని బిల్లులు ఇవ్వలేదని, గ్రామపంచాయితీ నోటీస్ బోర్డులపై పనికి సంబంధించిన వివరాలను చూపడం లేదని, మస్టర్‌లో, ఎన్‌బీ రికార్డులో ఎన్నో తేడాలున్నాయని, ఆల్ వర్క్ లొకేషన్ వివరాలు, సిటీజన్ ఇన్ఫర్మేషన్ ఇవ్వడం లేదని, నర్సరీ బిల్స్ ఓచర్స్ చూపించడం లేదని, రామంచ గ్రామానికి సంబంధించిన మస్టర్ చూపించడం లేదని, పనులకు సంబంధించిన నేమ్ బోర్డులు పెట్టడం లేదని, ఇప్పటి వరకు నర్సరీల్లో మొక్కలు నాటడం లేదని, ఇంకా బ్యాగ్ ఫిల్లింగ్ స్టేజ్‌లో ఉండటంపై మండల సామాజిక తనిఖీ అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్‌లపై నామమాత్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ శ్రీధర్, సామాజిక తనిఖీ బృందం అధికారులు, ఎంపిడీఓ మధుసూధన్, ఎంపిఓ రాజశేఖర్‌రెడ్డి, ఉపాధి శాఖ ఏపీఓ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**రామంచ గ్రామ ఉపాధి పనుల రికార్డులు మాయం:** రామంచ గ్రామానికి సంబంధించిన ఉపాధి హామీ పథక రికార్డులు మండల పరిషత్‌లోని ఉపాధి శాఖ కార్యాలయంలో ఉంచితే మాయం అయినట్లు సదరు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ బాబు ఆరోపించిన వైనాన్ని విన్న సామాజిక తనిఖీ అధికారులు విస్తుపోయారు. రికార్డులు మాయం అయినప్పుడు పోలీస్ శాఖకు ఫిర్యాధు ఎందుకు చేయాలేదని సంబంధిత అదికారులను ప్రశ్నించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖాపర చర్యలు తప్పవని, లెక్కల్లో తేలిన అమౌంట్‌ను ఎవరైనా సరే చెల్లించాల్సి ఉంటుందని తనిఖీ అధికారులు స్పష్టం చేశారు. కొంత మంది ఫీల్డ్ అసిస్టెంట్‌లు, శాఖ అధికారులు, సిబ్బంది పనితీరు బాగోలేదని అధికారులు అసహనం వ్యక్తం చేశారు.

## స్వర్ణోత్సవాల ఆహ్వానపత్రిక అందజేత

**కథలాపూర్, ప్రభాతవార్త :** మండలంలోని చింతకుట గ్రామంలోని భగవాన్ శ్రీసత్యానంద మహర్షి ఆశ్రమ స్వర్ణోత్సవాల ఆహ్వాన పత్రికను కరీంనగర్ బండి సంజయ్‌కుమార్‌కు శనివారం అందజేశారు. ఫిబ్రవరి 7,8,9తేదిల్లో నిర్వహించే స్వర్ణోత్సవాలకు హాజరు కావాలని శ్రీశ్రీశ్రీ శ్రీవిశోక తీర్థస్వామి సంజయ్‌కుమార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు రేంకల చిన్నమల్లయ్య, అంబల్ల సుశ్రీత్, బొలిశెట్టి శశి, సంక విష్ణు, రాజుశర్మ తదితరులు పాల్గొన్నారు.



# ఆన్‌లైన్ గేమ్ పేర మోసపోయిన ప్రభుత్వ ఉద్యోగి

**- సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకట రమణ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఆన్‌లైన్ గేమ్ పేరుతో ఓ ప్రభుత్వ ఉద్యోగి మోసపోయాడని సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకట రమణ తెలిపారు. జిల్లాకు చెందిన ఓ వ్యక్తి 1,36,96,290 రూపాయలు మోసపోయానని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఇటీవల ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ జె.కృష్ణమూర్తి కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడు రామగుండం మజీద్ కార్నర్ ఇందిరా నగర్‌కు చెందిన ఎక్సైజ్ శాఖలో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న మహమ్మద్ అబ్దుల్ నయీంను మంచిర్యాల బస్టాండ్ వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. నయీం ఫ్యాఫాబెట్ యాప్ ద్వారా డబ్బులు ఇన్వెస్ట్ చేస్తున్న అని చెప్పి తనకు ఎక్కువ మొత్తంలో ప్రాఫిట్ వస్తాయని నమ్మించి తరచూ డబ్బులు వేయించుకొని, వాటిని అతని అవసరాల



కోసం వాడుకున్నాడని, అంతేగాకుండా షేర్ మార్కెట్‌లో కూడా డబ్బులు ఇన్వెస్ట్మెంట్ చేస్తే డబ్బులు బాగా వస్తాయని చెప్పి, డబ్బులు తీసుకున్నాడని తెలిపారు. ఈ మేరకు నిందితున్ని అరెస్ట్ చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. అత్యాశకు పోయి ఆన్‌లైన్ యాప్స్‌లో డబ్బులు ఇన్వెస్ట్ చేసి మోసపోవద్దని సూచించారు.

# భర్త వేధింపులు తాళ లేక భార్య ఆత్మహత్య

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

భర్త వేధింపులు తాళ లేక భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాపూజీనగర్‌లో చోటు చేసుకుంది. వన్‌టౌన్ ఎస్ఐ ఎస్ఐ భూమేష్ తెలిపిన వివరాల ప్రకారం కాకనాడ కుమారస్వామి అదే కాలనీకి చెందిన మాడుగుల లలిత (18)ని ప్రేమించి గత నాలుగు నెలల క్రితం వివాహం చేసుకున్నాడు. నిత్యం మద్యం సేవిస్తూ జులాయిగా తిరుగుతూ పలు కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చాడు. నిత్యం భార్య మమతను కుమారస్వామి మట్టెలు, పుస్తెల తాడుతోపాటు అదనంగా 5లక్షలు కట్నం కావాలని వేధించే వాడని, దీంతో మమత శ్రీరాంపూర్‌లో నివాసం ఉండే తల్లిదండ్రులైన మాడుగుల మీనరావు, శారద వద్దకు ఈ నెల 26న వెళ్లగా, వాళ్లు సర్ది చెప్పి పంపించగా గోదావరిఖనికి వచ్చిందని, తిరిగి ఈ నెల 27న మళ్లీ గొడవ జరిగిందని, ఈ క్రమంలో భార్యభర్తలు అదే కాలనీకి చెందిన చిలుముల శివ రిసెప్షన్‌కు వెళ్లి రాత్రి ఒంటి గంటకు వచ్చారని, అదే సమయంలో కుమారస్వామి ఇంటి ముందు ఇరువురికి గొడవలు జరిగాయని, అక్కడ ఉన్న వారు, కుమారస్వామి కిటికీ లోంచి చూడగా మమత ఉరివేసుకొని కనిపించిందని తెలిపారు. స్థానికంగా ఉన్న వారు తలుపు తట్టగా కుమారస్వామి తలుపు తీశాడని, అప్పటికే నైలాన్ తాడుతో మమతపై కప్పుకు ఉరి వేసుకొని మృతి చెందిందని తెలిపారు. మృతురాలి తల్లి మాడుగుల శారద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బంధువు అని నమ్మితే...

గొల్లపల్లి ప్రభాతవార్త :

రోజు వారి కూలీ పనులు చేస్తే కానీ పూట గడవని కుటుంబానికి సమీప బంధువే 34 వేల రూపాయలను మోసం చేసి తన ఖాతాలోకి ట్రాన్స్ఫర్ చెపించుకున్న ఉదంతం గొల్లపల్లి మండలం లో వెలుగు చూసింది.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం గొల్లపల్లి మండలం లోని వెంగలాపూర్ గ్రామానికి చెందిన దామెర సురేష్ కు భార్య కమల,ఒక కుమార్తె ఉన్నారు భార్య కమల అనారోగ్యంతో ఆగస్టులో మృతి చెందింది.కమల కు జగిత్యాల రూరల్ మండలం లోని లక్ష్మిపూర్ లో గల బ్యాంకు లో సేవింగ్ ఖాతాకు పీఎం జేజేవై బీమా ప్రీమియం చెల్లించారు.బీమా ఉందని తెలిసిన స్థానికుడు,బంధువు అయిన బొంకటి రవి బీమా సొమ్ము కోసం దరఖాస్తు చేపించి డబ్బులు ఇప్పిస్తానని పత్రాలు తీసుకెళ్లి అప్లై చేశాడు.బీమా సొమ్ములు నామిని అయిన సురేష్ ఖాతాలో రెండు లక్షల జమ అయ్యాయి. పేరు తప్పుగా నమోదవటం వల్ల అందుకు బీమా డబ్బులు పొందడానికి అరవై నాలుగు వేల రూపాయలు ఖర్చు అయ్యాయని 34 వేల రూపాయలు బ్యాంకు పత్రాలపై సంతకాలు



చేపించుకొని తన ఖాతాకు మళ్లించు కున్నాడని మళ్లీ ఇంకా 30 వేల రూపాయలు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నాడన్నారు. బ్యాంకు అధికారులను వెళ్లి అడగగా బీమా డబ్బులు పొందడానికి ఎలాంటి ఖర్చులు ఉండవని బ్యాంకు అధికారులు తెలిపారన్నారు.తనను మోసం చేసి ఇన్సూరెన్స్ పేపర్ల పై సంతకం పేరుతో బ్యాంకు విత్ డ్రా ఫారాలపై సంతకం చేయించుకుని తన ఖాతాకు మళ్లించుకున్న డబ్బులను ఇప్పించి ఆదుకోవాలని బాధితుడు సురేష్ కోరుతున్నాడు.బాధితుడు సంతకం చేస్తేనే అమౌంట్ మరో ఖాతాకు ట్రాన్స్ఫర్ చేశామని బ్యాంక్ మేనేజర్ తెలిపారు.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

ఓదెల ప్రభాత వార్త.



రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఓదెల మండల కేంద్రంలో జరిగింది ఓదెల మండల కేంద్రానికి చెందిన గంగుల నాగరాజు తండ్రి శంకరయ్య వయసు 34 ఇతనికి ఇద్దరు కుమారులు ఉన్నారు తన భర్త గూడ్స్ రైలు కిందపడి మరణించాడని ఆర్థిక ఇబ్బందుల వలన ఆరోగ్యం బాగా లేనందున గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారని ఇతని భార్య స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ జి తిరుపతి తెలిపారు

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



మెట్‌పల్లి పట్టణానికి చెందిన కంభంపాటి వినయ్ (34) గత నాలుగు నెలల నుండి కోరుట్ల పట్టణంలోని ఐబిరోడ్‌లో గల ఓ ఇంటిలో కిరాయికి ఉంటున్నాడు. చేసిన అప్పులు తీర్చలేక అప్పుల బాధతో జీవితంపై విరక్తి చెందిన వినయ్ శనివారం తెల్లవారుజామున కిరాయి ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని తండ్రి దామోదర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ వివరించారు.

## ఏడాది ముగిసిన చేసిందేమీ లేదు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణిలో గెలిచిన జాతీయ సంఘాలు ఏడాది కాలంగా చేసిందేమీ లేదని టిబిజికెఎస్ నాయకులు అన్నారు. టిబిజికెఎస్ ఆర్జీ 2 యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో టిబిజికెఎస్ నాయకులు మాదాసు రామ్మూర్తి, నూనె కొమురయ్య, ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. కార్మికులకు ఎన్నో హామీలు ఇచ్చి ఇప్పటి వరకు అమలు చేయకుండా అధికారులకు వత్తాసు పలుకుతూ ఉద్యోగులను శ్రమదోపిడీకి పాల్పడుతున్నారని, ఎన్నికల ముందు జాతీయ సంఘాలు మెనిఫెస్టోలో పెట్టిన ఏ ఒక్క హామీపై కూడా ఇప్పటి వరకు చర్చ జరగలేదని, రాబోయే రోజుల్లో జాతీయ సంఘాల తీరును ఎండగడుతూ ఎండగడుతూ కార్మికుల పక్షాన హక్కుల సాధనకు నిరసనలు చేపడుతామని అన్నారు. సమావేశంలో నాయకులు చెరుకు ప్రభాకర్ రెడ్డి, ఐ.సత్యం, సతీష్, బేతి చంద్రయ్య, ముసుకుల అనిల్ రెడ్డి, రవితేజ, దాసరి శ్రీను, వెంకటేష్, మల్లేశ్వర్ రావు, మహేందర్, అవినాష్, శ్రీధర్, మల్లేశ్వర రావు, నరేష్, నరేందర్ తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

# డెంగ్యూతో ఒకరు మృతి

కొనరావుపేట, ప్రభాతవార్త.

డెంగ్యూతో కొనరావుపేట మండలంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మండల కేంద్రానికి చెందిన లోకుర్తి లచ్చయ్య (65) అనే వ్యక్తికి గత మూడు రోజుల క్రితం తీవ్ర జ్వరం రావడంతో కుటుంబ సభ్యులు అతన్ని సిరిసిల్ల ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. రక్తకణాలు తగ్గాయని అక్కడి వైద్యులు తెలిపి కరీంనగర్ ఆసుపత్రికి తీసుకు వెళ్లాలని సూచించడంతో వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు కూడా రక్తకణాలు తక్కువగా ఉన్నాయని తెలిపి ఆయనకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ ఆయన ఆరోగ్య పరిస్థితి పూర్తిగా విషమించి శుక్రవారం మృతి చెందాడు. మృతునికి భార్య గౌరవ్వ, ఇద్దరు కుమారులున్నారు. అయితే మండలంలో డెంగ్యూ మరణం నమోదు అవడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ విషయంలో నిర్లక్ష్యం వహించడం కారణంగా విష జ్వరాలు ప్రబలుతున్నాయని ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో గత కొంత కాలంగా పారిశుద్ధ్య నిర్వహణ పట్ల అశ్రద్ధ వహిస్తున్నారని, దీంతో పారిశుద్ధ్యం లోపిస్తుందని చెబుతున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ విషయంలో ఇంకా నిర్లక్ష్యం ప్రదర్శిస్తే విష జ్వరాలు ప్రబలే అవకాశాలున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## జ్వరం వచ్చిందని వెళ్తే గ్లూకోజులు సూదులు ఇచ్చి మహిళా ప్రాణాన్ని బలిగొన్న ఆర్ఎంపి వైద్యుడు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



జ్వరం వచ్చిందని వెళ్తే గ్లూకోజులు సూదులు ఇచ్చి ఆర్ఎంపి వైద్యుడు మహిళా ప్రాణాన్ని బలిగొన్నాడు. ఆర్ఎంపీ వైద్యుని నిర్లక్ష్యం ఒక మహిళ ప్రాణాన్ని బలితీసుకుంది. వైద్యం వికటించి మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని తుర్కాశి పల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ ఖాసింబి (30) మహిళా చికిత్స పొందుతూ మృత్యువాతకు గురైంది. భర్త అజీమ్ ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తన భార్య కాసింబికు జ్వరం రావడంతో ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి వైద్యులు జజ్జరి దేవేందర్ వద్దకు గురువారం వెళ్లినట్లు తెలిపారు. జ్వరంతో ఉన్న కాసింబికు తుంటికి ఇరువైపులా ఇంజక్షన్ చేసి మందులు రాసి పంపించారు. జ్వరం తగ్గకపోవడంతో శుక్రవారం సాయంత్రం అదే వైద్యుని దగ్గరికి వెళ్లగా చిన్న సైజు గ్లూకోజ్ లో ఇంజక్షన్ మందు కలిపి గ్లూకోజ్ ను ఎడమ చేతికి ఎక్కించారు. ఒక్కసారి చలి తీవ్రమై గ్లూకోజ్ పెట్టిన ఎడమ చేతికి మంటలు ఏర్పడి స్పృహ కోల్పోయినట్లు ఫిర్యాదు లో తెలిపారు. తక్షణం ఎల్లారెడ్డిపేట అశ్విని ఆసుపత్రికి తీసుకెళ్లగా తన భార్య చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందినట్లు పేర్కొన్నారు. భార్య జ్వరంతో బాధపడుతున్న విషయం తెలిసి, ఇంజక్షన్ చేస్తే ప్రాణం పోతుందని తెలిసికూడా ఆర్ఎంపీ వైద్యుడు దేవేందర్ స్వతహాగా ఇంజక్షన్ మరియు గ్లూకోజ్ పెట్టే అర్హత లేకున్నా గ్లూకోజ్ ద్వారా ఇంజక్షన్ ఇచ్చి తన భార్య మరణానికి కారణం అయ్యారని పోలీస్ స్టేషన్ కు ఇచ్చిన ఫిర్యాదులో ఆరోపించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రీకాంత్ సంఘటన స్థలానికి వెళ్లి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఖాసింబిని పోస్టుమార్టం కై ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆర్.ఎం.పి వైద్యుడు ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన వారు కావడంతో మృతురాలి భర్త అక్కడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎల్లారెడ్డిపేట్ ఎస్సై రమాకాంత్ తెలిపారు. మృతురాలికి మూడేళ్లలోపు ఒక పాప బాబు కలిగి ఉన్నారు. ఒక ఆర్.ఎం.పి వైద్యుని నిర్లక్ష్యంతో ఒక నిండు ప్రాణం బలి కావడం వైద్యుని తీరుపై ప్రజలు మండిపడుతున్నారు. అభము శుభము తెలియని పసిపిల్లలు తల్లి లేని అనాధలు అయ్యారని సంఘటన స్థలానికి వచ్చిన వారంతా పిల్లల్ని చూసి కంటతడి పెట్టారు.

# 60ఫిట్‌మెంట్‌తో కూడిన పీఆర్సీ ప్రకటించాలి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయులకు 60శాతంలో కూడిన పీఆర్సీ వెంటనే ప్రకటించి అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ యాదవ మహాసభ, ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల సా ్వమియాదవ్ అన్నారు. మండలంలోని నాగులపేట్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న కోకిల సత్యనారాయణ స్కూల్ అసిస్టెంట్ సోషల్ ఉద్యోగ విరమణ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆదాయ పన్ను పరిమితిని రూ. 15లక్షలకు పెంచాలని, నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, రాష్ట్రంలో సర్వీస్ రూల్స్ రూపొందించి ఎంఈఓ, డిప్యూటీ ఈఓ, డైట్ లెక్చరర్ పోస్టులను పదోన్నతులతో భర్తీ చేయాలని, 24సంవత్సరాల సర్వీసు పూర్తి అయి గెజిటెడ్ హోదా లభించని ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ గెజిటెడ్ హోదా కల్పించాలని కోరారు. కోకిల సత్యనారాయణ దంపతులకు భగవద్గీత ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమె ్మల్సీ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డి, టీజీయూఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు నూనావత్ రాజు, పలు సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫీజురియంబర్స్మెంట్ నిధుల సాధనకై జనవరి 8న ఛలో హైదరాబాద్

## బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బ్రహ్మాండబేరి నరేష్ ఆధ్వర్యంలో శనివారం జగిత్యాల పట్టణంలో జనవరి 8న ఇందిరా పార్క్ వద్ద జరిగే బీసీ విద్యార్థుల సమర శంఖారావం వాల్ పోస్టర్లని బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ మరియు బిసి విద్యార్థి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు విక్రమ్ గారు మాట్లాడుతూ తక్షణమే గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి సుమారుగా 4,500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల కు ఏ విధంగా అయితే స్కాలర్షిప్లు విడుదల చేస్తున్నారో బీసీ విద్యార్థులకు కూడా ర్యాంకుతో సంబంధం లేకుండా పూర్తి ఫీజులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి అని అన్నారు. బిసి విద్యార్థి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ మాట్లాడుతూ బీసీ గురుకులకు, సంక్షేమ వసతి గృహాలలో సొంత భవనాలు నిర్మించాలి మరియు మోలి కసదుపాయాలు కల్పించాలి, ప్రైవేటు యూనివర్సిటీలలో రిజర్వేషన్లను అమలు చేయాలి, పూలే ఓవర్సీస్ స్కాలర్షిప్ మంజూరు సంఖ్యను పెంచాలి. హైదరాబాదులో 10 ఎకరాలలో పూలే నాలెడ్జ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలి. అదేవిధంగా రాష్ట్రంలో నుండి అన్ని జిల్లాల విద్యార్థి నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విద్యార్థుల సమర శంఖారావాన్ని విజయవంతం చేయాల్సిందిగా బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు విక్రమ్ గౌడ్



కోరారు. ఈ కార్యక్రమంలో బిసి జగిత్యాల జిల్లా మహిళ అధ్యక్షురాలు గంగం జలజ, యువజన జిల్లా అధ్యక్షులు ముఖేష్ కన్నా, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ ఒంటిపులి రాము, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వరద సాయి, జిల్లా ఉపాద్యక్షులు రామగిరి రమేష్, సంక్షేమ సంఘం రా ష్ట్రసహాయ ప్రధాన కార్యదర్శి రంగు సంపత్, బిసి విద్యార్థి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉ పాధ్యక్షులు ప్రశాంత్, తిరుపతి, బిసి విద్యార్థి సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు భీమారం విద్యార్థుల ఎంపిక

భీమారం, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సీయం కప్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ జూనియర్ క్రీడా పోటీల్లో విద్యార్థులు పుష్పాల రచన, పల్లికొండ కీర్తనలు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు జవ్వాజి అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా వ్యామామ ఉపాధ్యాయుడు పెసరి తిరమలేశ్ మాట్లాడుతూ ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థులు హన్మకొ ండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను డీవైఎస్ఓ శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ ఒలంపిక్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, తుమ్మల రమేష్‌రెడ్డి, సిద్ధారెడ్డి, బసరవేణి లక్ష్మణ్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సదుల ప్రసాద్, నరుకుల శ్రీధర్, నజీమా సాహెబా, ఎండి.అప్సర్, కొప్పుల నరేందర్, కొక్కుల జయశ్రీ, రమేష్, నీలిమ, సంధ్యారాణి, రాణి, నవ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణానికి స్థలం కేటాయింపు

బోనకల్, ప్రభాతవార్త:

కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 200 చ.అ పైగా స్థలాన్ని కేటాయించారు. శనివారం మండల తాసిల్దార్ అనిశెట్టి పున్నమ్ చందర్, ఆర్ అండ్ బి ఏ ఈ శ్రీకాంత్ జెసిబి తో ఆ యొక్క స్థలాన్ని శుభ్రపరిచారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రభుత్వం నిర్మించే మోడల్ ప్రకారం నిర్మించుకొనుటకు ఒక ఇందిరమ్మ మోడల్ ఇంటి ని నిర్మించాలని స్థలాన్ని కేటాయించారు.

# ఇరువురికి ఎల్‌ఓసీ మంజూరీ

కథలాపూర్, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన వి.రమ, సిహెచ్ ముత్తయ్యలు అనారోగ్య సమస్యల వల్ల అత్యవసర చికిత ్స నిమిత్తం నిమ్స్ ఆస్పత్రిలో చేరగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమె ్మల్యే ఆది శ్రీనివాస్ తెలుపగా స్పందించారు. ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి ప్రభుత్వం నుండి రమకు రూ. 1లక్ష 50వేలు, ముత్తయ్యకు రూ. 1లక్ష 75వేల ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు ఎల్‌ఓసీ మంజూరీ చేయించారు.

# ఘనంగా డాక్టర్ బంగారుస్వామి జన్మదిన వేడుకలు

## -రెనె ఎమర్జెన్సీ, క్రిటికల్ కేర్ ఆస్పత్రిలో రక్తదాన శిబిరం

కోరుట్ల, ప్రభాతవార్త




రెనె గ్రూప్ ఆఫ్ హాస్పటల్స్ చైర్మెన్ డాక్టర్ బంగారు స్వామి జన్మదిన సందర్భంగా పట్టణంలోని రెనె ఎమర్జెన్సీ, క్రిటికల్ కేర్ సెంటర్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ముందుగా జన్మదిన కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. డాక్టర్ బంగారు స్వామి వైద్యరంగంలో మరిన్ని సేవలు అందిస్తూ నిండు నూరేళ్ల ఆరోగ్యంతో సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నామని ఆస్పత్రి నిర్వాహకులు అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 50మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆస ్పత్రి వైద్యులు సమీర్, ఆస్పత్రి ఇంచార్జ్ బత్తిని అనుదీప్, సిబ్బంది అకిఫ్, నవీన్, పాషా, లత, వనజ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.




# నూతన అధ్యక్షులు స్వీతి అనూప్‌కు ఘన సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల, మెట్‌పల్లి ప్రసూతీ వైద్యం గైనకాలజిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా నూతన కార్యవర్గం ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఇందులో అధ్యక్షురాలుగా కోరుట్ల నర్సింగ్ హోం గైనకాలజిస్ట్ డాక్టర్ స్వీతి అనూప్‌రావు ఎన్నిక కాగా వారిని ఎంఐఎం కోరుట్ల అధ్యక్షుడు ఎంఏ.రఫీ, పార్టీ సభ్యులు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ అనూప్‌రావు, వై.రీతూరావు, నిశ్చల్‌రావులతో పాటూ ఎంఐఎం నాయకులు వాజిద్, రహీం, హఫీజ్, మజార్, రౌఫ్, సమీర్, చాంద్, ముజాహిద్, ఫయాజ్, నిజాం, కలీం, హాజీ, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# 15వ విడుత సోషల్ ఆడిట్ ప్రజా వేదిక

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో 15వ విడుత సోషల్ ఆడిట్ సమావేశం శనివారం జరిగింది. ఇట్టి ఆడిట్‌లో కూలీల వేతనాలు రూ. 2కోట్ల్ల 63లక్షల 31వేల 127, మెటీరియల్స్ రూ. 1కోటి 59లక్షల 828లు జరుగగా, దీనిలో రూ. 23వేల 473లు రికవరీ వచ్చినట్లు అధికారులు తెలిపారు. పనులు నాణ్యతగా ఉండాలని, గ్రామంలో పూర్తి స్థాయిలో మొక్కలు బతకాలని, మాస్టర్‌లో కొట్టివేతలు ఉండకూడదని డీఆర్డీఓ రఘువరన్ తెలిపారు. ఉపాధి హామి పథకానికి వచ్చే కూలీలకు జాబ్‌కార్డు లేని వారికి జాబ్ కార్డ్ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీఓ మధన్, ఏడీవీఓ దేవేందర్‌రెడ్డి, అంబుడ్స్‌మెన్ కృష్ణారెడ్డి, ఎంపీడీఓ రామకృష్ణ, యంపీఓ కృపాకర్, సామాజిక తనిఖీ ఎస్ఆర్పీ సాయిలు, పీఆర్ఏఈ సుచరిత్, ఎఈఓ మమత, సీఓ రాజేందర్, టీఏలు దారసింగ్, గంగారాధ, స్రవంతి, కార్యదర్శులు, ఫీల్ ్డ అసిస్టెంట్లు, సామాజిక తనిఖీ బృందం సభ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో గేదే మృతి

మేడిపల్లి, ప్రభాతవార్త



మండలంలోని కొండాపూర్ గ్రామ శివారులోని శివగంగా ప్రాంతంలో బెక్కం శంకర్ పొలం వద్ద గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు గేదే తగిలి మృతి చెందింది. గ్రామానికి చెందిన చెట్టె మల్లేశం అనే రైతుకు చెందిన గేదే గడ్డిమేస్తూ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ తీగకు తగలి చనిపోవడంతో రూ. 50వేల నష్టం వాటిల్లిందని, తనను ప్రభుత్వం ఆదుకోవాలనికోరారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు 5అడుగుల ఎత్తులోనే విద్యుత్ తీగలు ఉండడం, ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పెనిషింగ్ లేకపోడడంతోనే ఈ ప్రమాదం జరిగిందని రైతు వాపోయారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా విద్యుత్ అధికారులు చొరవ చూపాలని రైతులు కోరారు.

# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు అందజేయాలి

## అడిషనల్ కలెక్టర్ శ్రీలతకు వినతిపత్రం అందజేసిన బి ఆర్ఎస్ నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రజాపాలనలో దరాఖాస్తు చేసుకోన్న ఆర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని అడిషనల్ కలెక్టర్ కి బిఆర్ఎస్ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు గ్యారంటీల పథకాలు అమలులో భాగంగా ప్రజాపాలన క్రింద ఆర్హులైన వారి నుండి దరాఖాస్తు లను స్వీకరించిన విషయం తెలిసిందే. అయితే అందులో చాలా మంది వివిధ పథకాలకు (గృహక్ష్మి, ఇందిరుణళ, గృహ్ జ్యాతి మహాలక్ష్మి. రైతు భరోసా, యువ వికాసం మరియు చేయూత) ఆర్హులైన లబ్ధిదారులు ప్రజాపాలన దరాఖాస్తులో మార్క చేసుకోని కావాలసిన పత్రాలను జతచేసి సంబంధిత అధికారికి అందజేయడం జరిగింది. కాని లబ్ధిదారులు దరాఖాస్తులు ఆన్లైన్ చేసే ప్రక్రియలో చాలా మంది లాబ్దిదారులు వివిధ పథకాలకు ఆర్హులై వుండి కూడా ఆన్లైన్ లో వివరాలు నమోదు కాకపోవడం వల్ల ఆర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలకు దూరం అవుతున్నారు. కావున ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోని ఆర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయగలరని అన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వివరాలు పేపర్లకే పరిమితం కాకుండా సమీక్ష చేసి అర్హులైన వారికి అన్ని పథకాలు అందజేయాలని రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్ జగిత్యాల రూరల్,అర్బన్ రాయికల్ పట్టణం రాయికల్ మండల పార్టీ అధ్యక్షులు ఆనంద్ రావు, తుమ్మ గంగాధర్,అనిల్ ,మల్లేష్ రాయకల్ మండల మహిళా అధ్యక్షురాలు స్పందన నాయకులు పడిగేలా గంగారెడ్డి, రత్నాకర్ రావు, హన్మాండ్ల మహేష్ గంగారాం, లక్మన్ రావు,హరీష్, బాలే చందు, గడ్డం గంగారెడ్డి, సంహిత్ రావు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త

## యాంటీ డ్రగ్స్ మరియు సైబర్ నేరాల పైన అవగహన సదస్సు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీ లో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల టౌన్ సీఐ ఆధ్వర్యంలో పోలీస్ కళా బృందం చే ఆంటీ డ్రగ్స్, సైబర్ నేరాలు, షీ టీం పైన, రోడ్డు ప్రమాదాల పైన, పోలీస్ యొక్క అనేక చట్టాల అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం వారు పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల టౌన్ ఎస్సై గీత మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని దేశానికి స్ఫూర్తిగా నిలవాలని, సెల్ఫోన్ వినియోగం దూరంగా ఉండాలని, సోషల్ మీడియాలో జరుగుతున్న, మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని,డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు విద్యార్థిని విద్యార్థులకు వివరించారు, గొప్ప చదువులు చదువుకొని ఉద్యోగాలు చేపట్టాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అని అన్నారు.అదే విధంగా యాంటీ హ్యూమన్ ట్రాఫకింగ్ యూనిట్ ఇన్చార్జి సౌజన్య మాట్లడుతూ విద్యార్థులు హ్యూమన్ ట్రాఫికింగ్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మోనిక రావు, అజిత ,రజిత ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిని కలిసిన అసెంబ్లీ కన్వీనర్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను శనివారం జగిత్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్, న్యాయవాది చిలుకమర్రి మదన్ మోహన్ కరీం నగర్లోని బండి సంజయ్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా కన్వీనర్ చింతల గంగాధర్, బిజెపి జగిత్యాల పట్టణ దళిత మోర్చ అధ్యక్షులు నక్క జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## మనిషాను అభినందించిన జిల్లా పశువైద్య అధికారి మనోహర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఇటీవల కిసాన్ సేవా రత్న జాతీయ పురస్కారం అందుకున్న మెట్టుపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ మనీషా పటేల్ ని జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ ఎల్ మనోహర్ ,అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి.నరేష్ , జిల్లాలో పని చేస్తున్న వెటర్నరీ డాక్టర్ లు సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనీషా మాట్లాడుతూ ఎల్లవేళలా సహకారం అందిస్తూ నాకు ప్రోత్సాహం అందించిన జిల్లా అధికారులకు, నా తోటి అధికార్లకు మరియు సిబ్బందికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## రక్తదానం చేసిన మెగా అభిమాని

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడలోని ప్రైవేట్ ఆసుపత్రిలో రక్తహీనతతో బాధ పడుతూ చికిత్స పొందుతున్న కొడిమ్యాల మండలం తిప్పయిపల్లి గ్రామానికి చెందిన జమునకు బి పాజిటిక్ రక్తం అవసరముండగా విషయం తెలుసుకున్న మెగా అభిమాని సింహాచలం హరికృష్ణ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన మెగా అభిమాని సింహాచలం హరికృష్ణకు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం చేసిన హరికృష్ణను రాష్ట్ర చిరంజీవి యువత, ఎస్ఆర్ఆర్ దేవస్థానం మాజీ డైరెక్టర్ అరుంతేజ చారి అభినందించారు.

## 2లక్షలు పైబడిన రుణాలను 2లక్షల వరకు వెంటనే మాఫీ చేయాలి

### - బీజేపీ మండల అధ్యక్షుడు అన్నవేణి వేణు

రాయికల్, ప్రభాతవార్త :



రెండు లక్షలు పైబడిన ఋణాలను,రెండు లక్షల వరకు రేషన్ కార్డుతో సంబంధం లేకుండా,పట్టా బుక్ ఆధారంగా మాఫీ చేయాలని, ఎన్నికల హామీ లో ఇదే విధంగా చెప్పి గద్దెనెక్కిన తర్వాత రుణమాఫీ కి కొర్రీలు పెడుతూ లబ్దిదారులను తగ్గించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని,రాయికల్ మండల వ్యాప్తంగా ఇంకా 40 శాతం వరకు మాఫీ కాని రైతులు ఉన్నారని, అసలు వాళ్లకు మాఫీ అవుతుందో కాదో అని, రోజు వ్యవసాయ శాఖ మరియు బ్యాంకు ల చుట్టూ తిరుగుతున్నారని,ఏ అధికారిని అడిగినా కూడా తెలియదు అనే సమాధానం వస్తుంది అని, అసలు పరిపాలన అంటే తెలియని ప్రభుత్వాన్ని ప్రజలు మొదటిసారిగా చూస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ విధానాలతో ఇంకో 50 సంవత్సరాల వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే తెలంగాణ ప్రజలు ఉలిక్కిపడేలా అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే ఇంతటి అప్రతిష్టను మూటగట్టుకున్న ప్రభుత్వం గా కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని,రాయికల్ మండల వ్యాప్తంగా రుణమాఫీ కాని రైతుల వివరాలు సేకరిస్తున్నామని, వారందరితో కలిసి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్నామని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు అన్నవేణి వేణు పత్రిక ప్రకటనలో తెలిపారు.

## పాఠశాలలను సందర్శించిన జిల్లా విద్యాధికారి

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని పలు పాఠశాలలు నాచుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలను శనివారం రోజున జిల్లా విద్యాధికారి ఎల్. రాము సందర్శించారు. పాఠశాలల సందర్శనలో భాగంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల తో మాట్లాడి ప్రణాళిక బద్ధంగా పరీక్షలకు సిద్ధం కావాలని మార్గదర్శకం చేశారు. అనంతరం మధ్యాహ్నం భోజనం పరిశీలించారు. ఇట్టి సందర్శనలో సెక్టోరియల్ అధికారి కే రాజేష్, మండల విద్యాధికారి ఏ. శ్రీనివాస్, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## యూనివర్సల్ ఇమ్యూనైజేషన్ ప్రోగ్రాం

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం ఇందిరా నగర్ గ్రామంలో డాక్టర్ రాధా రెడ్డి ఆధ్వర్యంలో యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం నిర్వహించి చిన్నపిల్లలకు వ్యాక్సిన్లు ఇవ్వడం జరిగింది. చిన్నపిల్లలకు అన్ని వ్యాక్సిన్లు సకాలంలో ఇవ్వాలని టీకాలకు సంబంధించి ఎటువంటి నెగ్లిజెన్స్ లేకుండా సరైన సమయంలో ఇవ్వటం వలన పిల్లలకు ఇమ్యూనిటీ పవర్ పెంచి ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఎన్ సి డి లో భాగంగా షుగర్, మరియు బీపీ వాళ్లను చెక్ చేసి రోజువారి మెడిసిన్ సక్రమంగా తీసుకోవాలి అని తెలియజేసి, వారికి సంబంధించిన యం సి పి కార్డ్స్ ఏ ఎన్ సి రిజిస్ట్రేషన్ లు ప్రభుత్వ ప్రసవాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి తగు సూచనలు చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని డెలివరీ మహిళలు చాలా జాగ్రత్తగా ఉండాలని సరైన విధంగా పౌష్టిక ఆహారం తీసుకోవాలని సరైన సమయంలో పిల్లలకు టీకాలు వేయించాలని వివరించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కుదుస్, హెచ్ ఎస్ కిషోర్ పవర్, ఎం.ఎల్ హెచ్.పి శిరీష, ఏ ఎన్.ఎం కళావతి మరియు ఆశ వర్కర్లు అంగన్వాడీ వర్కర్లు చిన్న పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న ఎస్‌బిఐ చీఫ్ జనరల్ మెనేజర్

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిదానంను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మెనేజర్ రాజేష్ కుమార్ దర్శించుకున్నారు. ముందుగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించారు. ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రావు శేష వస్త్రం కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు. వారి వెంట శ్రీకాంత్ చారి, ఎన్.రాజేందర , ఆలయ, బ్యాంక్ సిబ్బంది ఉన్నారు.

# దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా మార్చిన మాజీ ప్రధాని మన్మోహన్

**ఘన నివాళి అర్పించిన జువ్వాడి కృష్ణారావు**

మల్లాపూర్, ప్రభాతవార్త:

భారతదేశ మాజీ ప్రధానమంత్రి ప్రముఖ ఆర్థికవేత్త దేశాన్ని క్లిష్ట సమయంలో ఆర్థిక మంత్రిగా పగ్గాలు చేపట్టి ఆర్థిక సమస్యల నుంచి గట్టికించిన మహానుభావుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఈరోజు జరిగిన దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మో హన్ సింగ్ సంతాప సభలో మాట్లాడుతూ దేశాన్ని ఆర్థిక సరళీకృత విధానాల ద్వారా సుసంపన్నం చేసిన మహనీయుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ అని కొనియాడారు మన్మోహన్ సింగ్ దేశానికి రత్నం లాంటివాడని అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం మన అందరికి అత్యంత బాధాకరమైన విషయమని అన్నారు అనంతరం మన్మోహన్ సింగ్ చిత్రపటానికి అర్పించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీమండల



అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి జిల్లాకిసన్సెల్ అధ్యక్షులు జలపతి రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పలత నర్సయ్యా వైస్ ఇట్టెది చైర్మన్నారాయణ రెడ్డి డైరెక్టర్ ను టిపెల్లి ర్నాజ మాజీ సర్పంచ్ గజ్జి గంగారెడ్డి బండారు రమేష్ మాట్ల సోమయ్యా సిరిపురం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో ఎమ్మెల్యే సిఫారసు లేఖలకు అనుమతిపై హర్షం

మెటుపల్లి, ప్రభాతవార్త:

తిరుమలలో తెలంగాణ ఎమ్మెల్యేల సిఫారసు లేఖలను టీడీపీ బోర్డు త్వరలోనే అనుమతి స్తామని టిటిడి బోర్డు తెలుపడం హర్షనీయమని బిఆర్ఎస్ వై నియోజకవర్గ నాయకులు ఒజ్జెల శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటన లోహర్షం వ్యక్తం చేశారు. అన్నారు గత కొంతకాలంగా తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యేలు ఎంపీల, మంత్రుల సిఫార్సులేటర్ల ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానం దర్శనానికి అనుమతి కల్పించడం లేదని, తెలంగాణ నుంచి నిత్యం లక్షలమంది భక్తులు దర్శనం చేసుకుంటారని దీంతో రాష్ట్రం నుంచి టీటీడీ కి అధిక ఆదాయం సమకూర్తుంది అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యేలు ఎంపీలు సిఫారసు లెటర్ లను



అనుమతించాలని టిటిడి చైర్మన్ కు పలుమార్లు తెలంగాణ ప్రజా ప్రతినిధులు విన్నవించగా.. టిటిడి బోర్డు వారానికి రెండు సార్లు అనుమతిస్తున్నట్లు ప్రకటన విడుదల చేయడం హర్షనీయం అని అన్నారు.

## ఎంపీడీఓ కు పంచాయతీ సిబ్బంది సన్మానం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మెటుపల్లి మండల ఎంపీడీఓ గా బాధ్యతలు స్వీకరించిన మహేశ్వర్ రెడ్డి ని పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ సిబ్బంది శనివారం పూల బొకే, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి మండల గ్రామపంచాయతీ సిబ్బంది, సంఘం నాయకులు రాములు, గణపతి, వినోద్, దినేష్.ల్, బుమాచారి, రణధీర్, శ్రీనివాస్, పూర్ణ ,సీనియర్ సెక్రటరీ అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధానికి సంతాపం తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో శనివారం భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మోనం పాటించారు. ఈ సందర్భంగా మాజీ మండల అధ్యక్షుడు నూనేటి సంపత్ యాదవ్ మాట్లాడుతూ మాజీ ప్రధాని చంద్రశేఖర్ హయాంలో దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో దేశంలోని బంగారం సంపదను ఇతర దేశాలకు తాకట్టు పెట్టగా ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ బాధ్యతలు చేపట్టి పీవీ నరసింహారావు సారథ్యంలో తిరిగి వాటిని దేశానికి తీసుకు వచ్చి భారతదేశాన్ని ఆర్థికంగా పటిష్ట పరిచిన ఘనత మన్మోహన్ సింగ్ కె దక్కుతుందన్నా ర. ఈ కార్యక్రమంలో , మాజీ సర్పంచ్ పుప్పాల నాగార్జునారావు, మాజీ ఎంపిటిసి లు కదురు మానస సతీష్, మాదాసి సువర్ణ చందు, నాయకులు ఓడ్నాల శ్రీనివాస్, బండ మల్లారెడ్డి, సాంబారావు, సారంగపాణి, వెన్నెల సది, తిరుపతి, చేరాలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మృతితో దేశానికి తీరనిలోటు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరనిలోటని మండల మాజీ జెడ్పిటిసి గోపగోని సారయ్య గౌడ్ అన్నారు శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మోనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక శాస్త్రవేత్తగా తన జీవితాన్ని ప్రారంభించిన మన్మోహన్ సింగ్ అంచలంచెలుగా ఎదుగుతూ దేశ ప్రధానిగా రెండు పర్యాయాలు పనిచేసి భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపారని అన్నారు. .నిరాడంబరుడిగా సౌమ్యరుడిగా దేశ రాజకీయాలో, ప్రజల హృదయాల్లో మన్మోహన్ సింగ్ చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సదయ్య ,నాయకులు ఎండి మునీర్ సబ్బని రాజమల్లు బంగారు రమేష్, మాదాసి సతీష్ , శివరామకృష్ణ జిన్నా రామచంద్రం రెడ్డి ,ఆషాడపు సురేష్, గోలి సుధాకర్, తదితరులు ఉన్నారు.

## రాజన్న క్షేత్రం... భక్తజన సంద్రం

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం శనివారం భక్తజన సంద్రంగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వత్రాల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. 35వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# మెట్‌పల్లి వార్త



## కేశపూర్‌లో మున్నూరుకాపు ఉచిత వైద్య శిబిరం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం ఇబ్రహీంపట్నం మండలంలోని కేశాపూర్ గ్రామ మున్నూరు కాపు కులస్తులకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిభిరాన్ని ఇబ్రహీంపట్నం ఏఎంసి చైర్మన్ బోరిగెం రాజు ప్రారంభించారు, ఈ శిబిరంలో 120 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తుల తో పాటు మారుమూల గ్రామీణ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, మాజి సర్పంచ్ నల్ల మీనా రమేష్, నల్ల రామరాజు, దుదిగమ గంగాధర్, ముక్కెర వేణుగోపాల్ యాదవ్, మున్నూరుకాపు యువజన సంఘం అధ్యక్షులు దాసరి పెద్ద నర్సయ్యా, చల్లా పురుషోత్తం, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో జరిగిన సీఎం కప్ జిల్లా స్థాయి పోటీల్లో ఇబ్రహీంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు కిడ్స్ జావెలిన్ త్రో విభాగంలో టేకు మహేందర్, కబాడ్డీ విభాగంలో డి. అమూల్య జిల్లా స్థాయిలో రాణించి సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి డాక్టర్ రవికుమార్ పేర్కొన్నట్లు శనివారం హై స్కూల్ హెచ్ఎం రాజన్న తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక కావడంలో విశేష శిక్షణను అందించిన హై స్కూల్ పిడి రాజు, విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు , ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## భీమేశ్వరాలయంలో శనిత్రయోదశి పూజలు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామి ఆలయంలో శనివారం త్రయోదశి సందర్భంగా భక్తుల రద్దీ పెరిగింది. పట్టణ ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు శని దేవుళ్లకు పూజలు చేశారు. భక్తులతో ఆలయం సందడిగా మారింది.



# ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన గొప్ప వ్యక్తి మన్మోహన్‌సింగ్

కొనరావుపేట, ప్రభాతవార్త.



చిన్నాభిన్నంగా ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన గొప్ప వ్యక్తి మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణం దేశానికి తీరని లోటని అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ కన్నుమూయడం పట్ల సంతాపం ప్రకటిస్తూ మండల కేంద్రంలో శనివారం ఆయన చిత్ర పటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు సార్లు దేశానికి ప్రధానిగా పని చేసిన మన్మోహన్‌సింగ్ అవినీతికి తావు లేకుండా పని చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు చందనగిరి గోపాల్, గొట్టె రుక్మిణి, నందు గౌడ్, రవీందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, బుర్ర రవీందర్, దేవరాజు, మార్కెట్ డైరెక్టర్ మాందాల లింబయ్య, బసెట్టి నాగరాజు, ప్రభాకర్ రెడ్డి, అజీమ్, వల్ల్య నాయక్, సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి, గొట్టి శంకర్, మానక సత్యం, మనోజ్ తదితరులున్నారు.

# మెడికల్ షాప్, క్లినిక్ ను తనిఖీ చేసిన డిప్యూటీ డిఎం హెచ్ఓ

గంభీరావుపేట, ప్రభాత వార్త:

వైద్యం వికటించి మహిళ మృతి చెందిన సంఘటనలో అధికారులు చర్యలు చేపట్టారు. క్లినిక్ ను సీజ్ చేస్తామని క్లినిక్ నిర్వాహకుల ను హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జా ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో పి ఓ ఎం సి హెచ్ డాక్టర్. ఏంజెలా ఆల్ ఫ్రెడ్ డిప్యూటీ డిఎంహెచ్ఓ ఆర్ఎంపి క్లినిక్ ను శనివారం తనిఖీ చేశారు. ముందుగా ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలోని ఆర్ఎంపి క్లినిక్ తనిఖీ చేసి అనంతరం గంభీరావుపేట మండలం సముద్రా లింగాపూర్ గ్రామంలోని న్యూ లక్ష్మీ మెడికల్ స్టోర్ లో తనిఖీలు నిర్వహించారు. తుర్కా సిపల్లి గ్రామానికి చెందిన ఫేక్ కాసింబి మహిళ తీవ్ర జ్వరంతో ఆర్ఎంపీ వద్ద చికిత్స పొంది, ఆమె పరిస్థితి విషమించడంతో అశ్విని ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. విచారణలో భాగంగా ఆర్ఎంపీ క్లినిక్ ను అధికారులు సందర్శించి చీజ్ చేస్తామని నిర్వాహకులకు హెచ్చరిస్తూ క్లినిక్ ను



మూసి వేయించారు. డిప్యూటీ బిఎంహెచ్వో వెంట లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిహెచ్ఓ రమేష్. వైద్యాధికారి అభినయ్ లు పాల్గొన్నారు

# నిధుల మంజూరుకి మంత్రికి వినతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం రాజేశ్వరరావు నగర్ కాలనీ లోని సీతారామాంజనేయ ఆలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా శనివారము కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఉన్న మంత్రిని నేరుగా కలిసి పహారి గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా మంత్రికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా హైమస్ లైట్ ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో బిజెపి మండల శాఖ ఉపాధ్యక్షులు దుంపటి యెలెందర్, ఒడ్డెర సంఘం మండల అధ్యక్షులు పిట్ల బాబు, మాజీ ఎంపిటిసి ఉమ్మారెడ్డి శంకర్ రెడ్డి. టిఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు అల్లెపు బాబు, నాబార్డ్ కమిటీ సభ్యులు పల్లపు రాములు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన సంకటి మల్లయ్య జీవనోపాధి కొరకు పెంచుకుంటున్న సుమారుగా, 20 గొర్రెలు ఇటీవల కుక్కల దాడిలో మృతి చెందిన విషయం విదితమే,విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం వారి నివాసానికి వెళ్లి,మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి,భరోసా నిచ్చారు, వీరి వెంట పీసీసీ కార్యవర్గ సభ్యులు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేంధర్ రెడ్డి,నాయకులు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# శాంతి భద్రత పరిరక్షణకు ప్రజలు పోలీసులకు ఎల్లప్పుడూ సహకరించాలి

**-చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు**

**-మల్కాపేటలో పోలీస్ మీ కోసం**

కొనరావుపేట, ప్రభాతవార్త:



శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజల సహకారం ఎల్లప్పుడూ అవసరమని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. కొనరావుపేట మండలంలోని మల్కాపేట గ్రామంలో పోలీస్ మీ కోసం కార్యక్రమాన్ని కొనరావుపేట ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో సాధారణ పౌరులతో పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్ కొనసాగిస్తూనే, నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో అక్రమ దందాలు, అక్రమ రవాణాలు, అసాంఘిక కార్యకలాపాలపై ఎలాంటి సమాచారం ఉన్న స్థానిక పోలీసులకు అందించాలని సూచించారు. గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు నేరాల నియంత్రణకు దోహదపడతాయని అన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు వ్యాపారులు సహకారం అందించాలని కోరారు. రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కార్లలో వెళ్లేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, వాహనానికి సంబంధించిన ప్రతి ఒక్క ధృవీకరణ పత్రం వెంట ఉంచుకోవాలని, డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయవద్దని, పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. నిషేధిత గంజాయి, మాదకద్రవ్యాలు, గుడుంబా పై ఎలాంటి సమాచారం ఉన్న స్థానిక పోలీసులకు అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు సైబర్ నేరాల పట్ల ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని, తద్వార వాటి బారిన పడకుండా ఉండవచ్చని తెలిపారు. ఓటిపిలు చెప్పడం, అనుమానాస్పద లింకులను ఓపెన్ చేయడం ద్వారా సైబర్ నేరాలకు గురవుతారని, రోజుకో కొత్త తరహాలో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను టార్గెట్ చేస్తున్నారని, ప్రజలు ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని, ఆకతాయిలు మహిళలను వేధిస్తే వారి భరతం పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# సమగ్ర శిక్షణ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

**-బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రఘునాథ్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సమగ్ర శిక్షణ ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజులు చేయాలని బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథరెడ్డి డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు 19 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ సంఘీభావం తెలిపరు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఎస్ ఎన్ ఎ ఉద్యోగులను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఇప్పటివరకు రెగ్యులరైజ్ చేయకుండా విద్యను బోధించే ఉపాధ్యాయులను కూడా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. ఎస్ ఎస్ ఏ ఉద్యోగులను తక్షణమే రెగ్యులరైజ్ చేసి వారి న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని అన్నారు . రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడెపు రవీందర్ నాయకులు రెడ్డబోయిన గోపి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర హోం శాఖ మంత్రికి మండల సమస్యలపై బిజెపి నాయకుల వినతి

ప్రభాతవార్త/ఇల్లంతకుంట:



ఇల్లంతకుంట మండలంలో నెలకొన్న సమస్యలను బిజెపి నాయకులు శనివారం కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ కు వివరించారు . బిజెపి మండల అధ్యక్షుడు దేశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు కరీంనగర్ లోని మంత్రి గారి క్యాంప్ కార్యాలయంలో కలిసి ముందుగా సంజయ్ గారిని శాలువాతో సత్కరించారు . అనంతరం గత కొంతకాలంగా మండలములో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అంతేకాకుండా గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అనేక పనులు పెండింగ్ లో ఉన్నాయని సత్వరమే పరిష్కరించేలా కావలసిన నిధుల మంజూరికి కృషి చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు .

# కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

టేకులపల్లి , ప్రభాతవార్త:

ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం ఉమ్మడి జిల్లా సమన్వయ అధ్యక్షులు గుగులోతు వీరన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ...గత తొమ్మిది రోజులుగా ఐటీడీఏ భద్రాచలం కార్యాలయం ముందు గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్నారని అన్నారు.

# ఉద్యోగుల ఆత్మస్థైర్యాన్ని పెంచేలా ప్రభుత్వం ఆలోచన చేయాలి

**- తెలంగాణ ఎన్‌జీఓల సంఘం అధ్యక్షుడు బొంకూరి శంకర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, వారి ఆత్మస్థైర్యాన్ని పెంచేలా ప్రభుత్వం ఆలోచన చేయాలని తెలంగాణ ఎన్జీఓల సంఘం అధ్యక్షుడు, ఎంప్లాయీస్ జెఏసి చైర్మన్ బొంకూరి శంకర్ కోరారు. తెలంగాణ ఎన్జీఓల సంఘం రామగుండం యూనిట్ ఆధ్వర్యంలో స్థానిక ఎఫ్‌సిఐ క్రాస్ రోడ్డులోని ప్రైవేట్ భవనంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలని, పీఆర్‌సిని వెంటనే ప్రకటించాలని, ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ రూపొందించాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, 317 బాధితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వంకు మంచి పేరు తీసుకు రావాలని ఉద్యోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సందీప్ రావు, ఉపాధ్యక్షులు కొమురయ్య, పట్టణ కార్యదర్శి ప్రవీణ్, జాయింట్ సెక్రెటరీ కెపి సరిత, శివ, రామగుండం యూనిట్ సభ్యులు జగన్, అంజి, అలీ, రత్నం, శ్రీవాణి, స్వాతి, మధురిక, రిట కుమారి తదితరులున్నారు.

# సింగరేణి ఆసుపత్రి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఆర్జీ 1 ఏరియాలోని సింగరేణి ఆసుపత్రిలో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆర్జీ 1 బ్రాంచి అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ డిమాండ్ చేశారు. శనివారం సింగరేణి ఏరియా ఆసుపత్రిలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకొని మాట్లాడారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు గత రెండు నెలలుగా పెండింగ్ వేతనాలు చెల్లించడం లేదని, వెంటనే కాంట్రాక్ట్ వేతనాలు చెల్లించే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రతి నెల 7వ తేదీ లోపు వేతనాలు చెల్లించే విధంగా చూడాలని, ప్రతి నెల వేతన స్లిప్పులు, ప్రతీ సంవత్సరం సిఎంపిఎఫ్ చిట్టీలు ఇచ్చేలా చూడాలని, ప్రతి సంవత్సరం యూనిఫారంలు, మెడికల్ బుక్స్ ఇవ్వాలని అన్నారు. సింగరేణి సిఅండ్ఎండి గత కొన్ని నెలల క్రితం ప్రకటించిన సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వారి కుటుంబ సభ్యులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించే విధంగా యాజమాన్యం తగు చర్యలు



తీసుకోవాలని అన్నారు. లేకపోతే ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు దాసరి అనిల్, ముఖ్య నాయకులు సంతోష్, తొడుపునూరి రమేష్ తదితరులున్నారు.

# అయ్యప్పలకు అన్న ప్రసాదం నిర్వహించిన ఎమ్మెల్యే

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్ లో గల అయ్యప్ప మండపం విరిది వద్ద శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు మామ జనగామ గోపాలరావు జ్ఞాపకార్థం అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గురు స్వామి మిట్టపల్లి మురళి ఆధ్వర్యంలో స్వాములు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం సంతోషమని, గురుస్వామి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ సౌజన్యంతో గత 15 సంవత్సరాలుగా విరిది నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టడం గొప్ప విషయం అన్నారు. అనంతరం ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. అయ్యప్ప స్వామి నూతన సంవత్సరం క్యాలెండర్ లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి , ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## నిబంధనలకు లోబడి బ్లాస్టింగ్‌లు చేపట్టాలని వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిగణలోకి తీసుకున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు ఓసిపి 5లో బొగ్గును వెలికి తీసేందుకు జరుపుతున్న బ్లాస్టింగ్‌లను డిడిఎంఎస్ నిబంధనలకు లోబడే చేపట్టాలని సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్‌కుమార్‌కు రామగుండం కార్పొరేషన్ 44వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా వినతి అందజేశారు. అదేవిధంగా ప్రభావిత డివిజన్లలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సింగరేణి యాజమాన్యం పరిష్కరించాలని, స్థానిక నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి జిఎం సానుకూలంగా స్పందించి త్వరితగతిన సమస్యల పరిష్కారానికై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు.

## పంచాయతీల ఆదాయ వనరులకు ప్రజలు సహకరించాలి

కారేపల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త :

గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరులు సమకూరే ఇంటి పన్ను వృత్తి పన్నులను ప్రజల సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని మండల పంచాయతీరాజ్ అధికారి రవీంద్ర ప్రసాద్ అన్నారు. సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీలో శనివారం నిర్వహించిన గ్రామపంచాయతీ కార్యదర్శి అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఎంపీ ఓ మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది ప్రధానంగా పారిశుద్ధ్యం పైనే దృష్టి సారించాలని సూచించారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు రాంగ్ రూట్లో వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**-ట్రాఫిక్ ఎస్ఐ రవికాంత్**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని ట్రాఫిక్ ఎస్ ఐ రవికాంత్ అన్నారు. శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో ట్రాఫిక్ సిఐ అనిల్ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పలు వాహనాలను ఆపి, వాహనాల పత్రాలను పరిశీలించారు. రాంగ్ రూట్లో ప్రయాణాలు నేరమని , వాహనదారులు రాంగ్ రూట్లో నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు మెల్లగా వెళ్లాలని, అతివేగంతో ప్రయాణిస్తే ప్రమాదాల బారినపడి కుటుంబ పరంగా , ఆర్థికపరంగా నష్టపోతారని అన్నారు. వాహనాలు జాగ్రత్తగా నడిపి గమ్యం చేరుకోవాలని వాహనదారులకు సూచించారు. ఎస్సై రవికాంత్ వెంట సిబ్బంది ఉన్నారు.

# పెద్దపల్లి వార్త

## దేశ ప్రధానిగా మన్మోహన్‌సింగ్ సేవలు ఎనలేనివి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



దేశ ప్రధానిగా మన్మోహన్‌సింగ్ సేవలు ఎనలేనివని ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి అన్నారు. వృద్ధాప్యంతో మాజీ ప్రధాని, ఆర్థిక వేత్త, భారత రిజర్వు బ్యాంక్ మాజీ గవర్నర్ డాక్టర్ మన్మోహన్‌సింగ్ కన్నుమూయడం పట్ల సంతాపం ప్రకటిస్తూ సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 సైట్ ఆఫీస్‌లో ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఆయన చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. భారత దేశం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో తనదైన రీతిలో అనేక సంస్కరణలను తీసుకు వచ్చి దేశాన్ని గట్టెక్కించిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వేడుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి జి.వెంకటస్వామి, సహాయ కార్యదర్శి సయ్యద్ సలీం, టి.ప్రవీణ్ రెడ్డి, ఆనంద్ మజార్, రాజన్న, ఉదయ్, కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, రాజేష్, కిరణ్, షిఫ్ట్ ఇన్‌ఛార్జి మోహన్ తదితరులున్నారు.

## జాతీయ అవార్డుకు ఈదునూరి శంకర్ ఎంపిక

గోదావరిఖని, ప్రభాతవార్త.



భారత రత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భారత భూషణ్ జాతీయ అవార్డుకు గోదావరిఖనికి చెందిన సామాజిక వేత్త, పలు సేవా సంఘాల నిర్వాహకులు ఈదునూరి శంకర్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయనను జాతీయ అవార్డుకు ఎంపిక చేసినట్లు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గ్లోబల్ ఫౌండేషన్ న్యూఢిల్లీ నిర్వాహకులు డాక్టర్ మనీష్ గవాయి, ఇండియన్ గెలాక్సీ ఫౌండేషన్ న్యూఢిల్లీ నిర్వాహకులు ప్రియాంక సాతే తెలిపారు. జనవరి 3న క్రాంతి జ్యోతి సావిత్రి బాయి పూలే జన్మదిన వేడుకల సందర్భంగా అంబేద్కర్ గ్లోబల్ ఫౌండేషన్, ఇండియన్ గెలాక్సీ ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని న్యూ మహారాష్ట్ర సదన్‌లో నిర్వహించే కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేయడం జరుగుతుందని తెలిపారు. జాతీయ అవార్డుకు ఎంపికైన ఈదునూరి శంకర్‌ను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

## క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసికోల్లాసం

గోదావరిఖని, ప్రభాతవార్త.

క్రీడలు శారీరక దారుఢ్యం, మానసికోల్లాసం దోహద పడుతాయని కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గోదావరిఖనిలోని కృష్ణవేణి పాఠశాలలో ఇంట్రామూరల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడా రంగంలోనూ మంచి భవిష్యత్ ఉంటుందని, నైపుణ్యం గల క్రీడల్లో విద్యార్థులు రాణించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు బాస్కెట్ బాల్, వాలీబాల్, బ్యాట్మింటన్, రన్నింగ్, షాట్ పుట్, ఖోఖో తదితర పోటీలను నిర్వహించారు. కార్యక్రమం ముగింపు రోజు విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని డైరెక్టర్ తెలిపారు.



## రతన్ టాటా ఆశయాలను కొనసాగిస్తాం

### టాటా లైఫ్ ఇన్స్యూరెన్స్ బిఎం రామకృష్ణ రెడ్డి

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

కరీంనగర్ టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఘనంగా రతన్ టాటా జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు.. ఈ సందర్భంగా కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రి, అమ్మ ఫౌండేషన్, వీర బ్రహ్మేంద్ర స్వామి వృద్ధాశ్రమంలో అన్నదానంతో పాటు దేశరాజ్‌పల్లిలోని వందన అనాథాశ్రమంలో పిల్లలకు 60 దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు..రతన్ టాటా ఆశాలను కొనసాగిస్తామని టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచి మేనేజర్ సూర రామకృష్ణారెడ్డి అన్నారు. రతన్ టాటా జయంతిని పురస్కరించుకుని టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించినట్లు తెలిపారు. రతన్ టాటా ఆశయాలను కొనసాగుతూ వ్యాపారంలో నిజాయితీ, సేవా దృక్పథంలో ముందుకు సాగుతామన్నారు. టాటా సంస్థలు ఎప్పటికీ దాతృత్వం కలిగిన సేవలు దేశానికి అందిస్తాయని అందులో భాగంగానే రతన్ టాటా జయంతిని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. మున్ముందు కూడా మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్తామన్నారు. ప్రతి ఒక్క కుటుంబానికి ఆర్థిక భద్రత ఉండాలనే రతన్ టాటా ఆలోచన నుంచి ఆవిర్భవించిన టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా మారు మూల గ్రామాలకు సైతం సేవలను విస్తరిస్తామని, ప్రతి ఒక్కరికి బీమాతో ధీమా కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాట్నర్ నరేందర్‌రావు, ట్రైనర్ వెంకటేష్ వర్మ, అసిస్టెంట్ మేనేజర్లు వీరస్వామి, ఆదర్శకుమార్, చంద్రశేఖర్, ఏజెన్సీ పాట్నర్స్, సిబ్బంది పాల్గొన్నారు..




## పార్టీ కోసం పనిచేసే వారిని గుర్తించండి.

### పోలింగ్ బూత్ కమిటీలను ఏర్పాటు చేయండి

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

భారతీయ జనతా పార్టీ కోసం బాధ్యతతో పని చేసే వారిని గుర్తించాలని, నూతన పార్టీ కమిటీల్లో వారికి సముచిత ప్రాధాన్యం కల్పించాలనే ఆలోచనతో నూతన బూత్ కమిటీల ఏర్పాటును సత్వరం పూర్తి చేయాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. సంఘటన్ పర్వ్ 2024 ప్రోగ్రాంలో భాగంగా బిజెపి మండల అధ్యక్షుడు, ఎన్నికల అధికారులు, ఇన్చార్జిల తో ముఖ్య సమావేశం శనివారం పట్టణంలోని ఓ ప్రైవేట్ హోటల్లో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా పోలింగ్ బూత్ కమిటీల నిర్మాణం జరగాలన్నారు. ముఖ్యంగా జిల్లావ్యాప్తంగా పార్టీ కోసం పనిచేసేవారి గుర్తించాలన్నారు. మండల, జిల్లా కమిటీల్లో నూతన కమిటీల్లో పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి గుర్తింపు ఉంటుందన్నారు.అలాంటి వారికి సముచిత స్థానం కల్పించాలనే ఆలోచనతో బిజెపి పార్టీ ఉందన్నారు. ముఖ్యంగా పార్టీ నూతన కమిటీల్లో అన్ని వర్గాలను పరిగణలోకి తీసుకోనున్నారని తెలిపారు.ఆ దిశగానే పోలింగ్ బూత్ , మండల కమిటీలు ఏర్పాటు జరగాలన్నారు. ఇట్టి సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు భాస సత్యనారాయణ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్ యాదవ్, రాజేంద్రప్రసాద్, సీనియర్ నాయకుడు కన్నబోయిన ఓదెలు, జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం వాసుదేవరెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు, గుర్రాల వెంకటరెడ్డి లతోపాటు ఎన్నికల పరిశీలకులు ఇంచార్జిలు,మండల అధ్యక్షుడు, తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ప్రిన్సిపల్స్ కృషి చేయాలని అధికారులు ఆదేశించారు. జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి డి.కల్పన ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, సోషల్ వెల్ఫేర్, మోడల్ స్కూల్, మైనారిటీ, ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న ప్రిన్సిపల్స్‌తో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా డిఎంఅండ్‌హెచ్, డిసిపి రాజు, ఎసిపి రమేష్, అదనపు కలెక్టర్ వేణు హాజరయ్యారు. ఈ వారు మాట్లాడుతూ విద్యార్థులకు డ్రగ్స్ నివారణ కోసం, ఈవ్ టీజింగ్ నివారణ కోసం పోలీసు అధికారులు సూచనలు చేశారు. డిఎంఅండ్‌హెచ్ఓ విద్యార్థులకు సమతుల్య ఆహారం, పౌష్టికాహారం గురించి ప్రిన్సిపల్‌కు సూచనలు చేశారు. అలాగే ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, ఇంటర్మీడియట్ డైరెక్టర్ నిర్దేశించిన 90 రోజుల ప్రణాళికను ఖచ్చితంగా పాటిస్తూ మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.



## తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర మహా సభలకు నల్లగొండ జిల్లాకు తరలిన జిల్లా ప్రతినిధులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 6వ విద్యా, వైజ్ఞానిక మహా సభలకు జగిత్యాల జిల్లా నుండి పదునాలుగు మంది హాజరయ్యారు. ప్రారంభ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా శాసన మండలి చైర్మన్ ఆధ్వర్యంలో గుత్త సుకేందర్ రెడ్డి హాజరైయి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను ఆదర్శ వంతంగా తయారు చేయాల్సిన భాద్యతను తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేష తీసుకోవాల్సిన భాధ్యత ఉన్నదన్నారు. ఉపాధ్యాయుల, ఉద్యోగుల కు రావాల్సిన బకాయిలను తీర్చాల్సిన బాధ్యత ను ప్రభుత్వం గుర్తించి వాటిని దశల వారీగా చెల్లిస్తున్నదని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి మాట్లాడుతూ విద్య వ్యవస్థలో మరిన్ని మార్పులు తీసుకువచ్చి అభివృద్ధి చేయాల్సి ఉందని అన్నారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ మాట్లాడుతూ విద్య ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం అలవాడాలని అన్నారు.కార్యక్రమం లో ఎమ్మెల్సి లు అలుగుబెల్లి నర్సి రెడ్డి,కోటిరెడ్డి, జె ఎన్ యు మాజీ ఎస్ ఎఫ్ ఐ ప్రెసిడెంట్ పాల్గొని జాతీయ విద్య పాలసీ 2020 పై విశ్లేషణ చేశారు.మాజీ ఎం ఎల్ ఏ జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర ప్రతినిధులు, జిల్లా నుండి అధ్యక్షా ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్ సుందర్, అంబటి భూమేశ్వర్, ఉపాధ్యక్షులు డా. టి. శ్రీనివాస్, కోశాధికారి ఒజ్జా శ్రీనివాస్, వేముల శ్రీనివాస్ , ఆగమయ్య, ప్రసాద్, శ్రీధర్,గోపి, రాజేందర్, మహేందర్, గౌతమి, జయశ్రీ,,నవీన్ కుమార్ పాల్గొన్నారు




# కరీంనగర్ వార్త

## మండల కేంద్రంలో వాహనముల తనిఖీ

### ఎస్సై కొత్తపల్లి రవి

శంకరపట్నం ప్రభాత వార్తశంకరపట్నం

మండల కేంద్రంలో ఎస్సై కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో శనివారం డ్రంక్



అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేశారు మద్యం సేవించి వాహనాలు నడిపినా,ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకపోయినా, వాహన అనుమతి పత్రాలు, లైసెన్స్ లేకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై కొత్తపెల్లి రవి,హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ట్రైన్ ఎస్ఐ సుమన్ సైదాపూర్ ఎస్సై తిరుపతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 6లోపు మైనారిటీలు వివిధ కోర్సులలో శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జనవరి 6లోపు మైనారిటీలు వివిధ కోర్సులలో నాలుగు నెల బేసిక్ ఫౌండేషన్ కోర్సు శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జె.రంగారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్స్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్, స్టాఫ్ సెలెక్షన్ కమిటీ, బ్యాంకింగ్ మొదలైన వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి 4 నెలల బేసిక్ ఫౌండేషన్ కోర్సును అర్హులైన మైనారిటీ అభ్యర్థులకు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. అర్హత గల మైనారిటీ అభ్యర్థులు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ పెద్దపల్లి కార్యాలయంలో జనవరి 6లోపు దరఖాస్తులు సమర్పించాలని, దరఖాస్తుతోపాటు విద్యార్హత సర్టిఫికేట్లు జత పరచాలని పేర్కొన్నారు.

## జిల్లా క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరచాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రాష్ట్ర స్థాయి సిఎం కప్ పోటీల్లో పాల్గొనే జిల్లా క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరచాలని జిల్లా యువజన, క్రీడ శాఖ అధికారి ఎ.సురేష్ ఆకాంక్షించారు. ఈ నెల 30 నుంచి జనవరి 02 వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా క్రీడాకారులు ఖోఖోకు సంబంధించి నేడు వరంగల్‌లో రిపోర్టు చేయాలని, ఫుట్ బాల్‌కు సంబంధించి హకీంపేటల స్పోర్ట్స్ స్కూల్ రిపోర్ట్ చేయాలని తెలిపారు. జిల్లా తరుపున పాల్గొన్న క్రీడాకారులకు టీ షర్ట్స్, బస్ పాస్‌లు ఇవ్వడం జరుగుతుందని, క్రీడాకారులు మంచి ప్రదర్శన ఇవ్వాలని కోరారు. ఖోఖో టీమ్ వెంట కోచ్ ఇక్బాల్, ప్రణయ్, మధూకర్, శైలజ, క్రీడాకారులున్నారు.



# సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలు ప్రారంభం

ప్రభాతవార్త సుబేదారి:

పల్లెల నుండి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలు హనుమకొండ జేఎన్ఎస్ లో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్న పేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,





హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య శనివారం తిలకించారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ లో భాగంగా నిర్వహించిన పోటీలో హ్యాండ్ బాల్ ఆటను మేయర్, ఎమ్మెల్యేలు, కలెక్టర్, తదితరులు క్రీడాకారులతో కలిసి ఆడారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి వివిధ క్రీడాంశాలలో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను మేయర్, ఎమ్మెల్యేలు, కలెక్టర్ పరిచయం చేసుకున్నారు. క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ గ్రం థాలయ సంస్థ ఛైర్మన్ అజీజ్ ఖాన్, జిల్లా యువజన, స్పోర్ట్స్ ఆఫీసర్ అశోక్ కుమార్, ఇతర అధికారులు, కోచ్ లు, వ్యాయమ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు

# కమ్యూనిస్టులే దేశభక్తులు

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు వరంగల్ లో**

**కదం తొక్కిన కామ్రేడ్స్ వరంగల్ లో ఘనంగా సిపిఐ శత జయంతి ర్యాలీ**

హన్మకొండ బ్యూరో : ప్రభాత వార్త డిసెంబరు 28.

దేశంలో కమ్యూనిస్టులే నిజమైన దేశ భక్తులని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్స వాల సందర్భంగా వరంగల్ నగరంలోని రైల్వే స్టేషను నుండి వరంగల్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో మతాలు, కులాల మధ్య విబేధాలు సృష్టిస్తున్న మతోన్మాదులు దేశ ద్రోహులని అన్నారు. సమ సమాజ నిర్మాణమే సిపిఐ ధ్యేయం అన్నారు. అంతరాలు లేని సమాజం కోసం కమ్యూనిస్టుల పోరాటం చేస్తున్నారని అన్నారు. అంతరాలు లేని సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా సిపిఐ పనిచేస్తుందని అన్నారు.. అంతేకాకుండా స్వాతంత్రమే ధ్యేయంగా స్వాతంత్ర పోరాటంలో పాల్గొని దేశ స్వాతంత్ర కోసం పనిచేసిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కమ్యూనిస్టులదే కీలక పాత్ర అని, నిలువ నీడలేని ఎంతో మంది పేదలకు భూములు ఇండ్ల స్థలాలు ఇప్పించారని అన్నారు. వరంగల్ జిల్లాలో వేలాది మంది పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించిన ఘనత సిపిఐ దేనని అన్నారు. ఈ




కార్యక్రమానికి సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి అధ్యక్షత వహించగా కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బాషు మియా, పనాస ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు దండు లక్ష్మణ్, బుస్సా రవీందర్, తోట చంద్రకళ, అక్కపల్లి రమేష్, వీరగోని శంకరయ్య, కందిక చెన్నకేశవులు, గడ్డం యాకయ్య, ఓర్సు రాజు, ఎండి అక్బర్, మేడిది అశోక్, తాళ్లపల్లి జాన్ పాల్, పరికరాల రమేష్, జన్ను రవి, ఆరె రాజు, శరత్, మస్క సుధీర్, చింత కింది కుమారస్వామి ,అయిత యాకుబ్, పాలక కవిత ,గోవర్ధనా చారి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలను పరిష్కరించాలి

ప్రభాతవార్త బాలసముద్రం

:డిసెంబర్ 28, 29 తేదీలలో బీహార్ రాష్ట్రం ముజఫర్ పూర్ లో జరుగుతున్న అఖిలభారత రైతు సమఖ్య జాతీయ కమిటీ సమావ్నేశ జాతీయ అధ్యక్షులు అనుభవ్ శాస్త్రి (ఉత్తరప్రదేశ్) అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి గారు హాజరయ్యారు ఈ సందర్భంగా ఎన్ రెడ్డి హంస రెడ్డి ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య పాలనా సూత్రాలకు కట్టుబడకపోవడాన్ని తీవ్రంగా నిరసిస్తున్నాము. న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్న అన్ని రైతు సంఘాలు మరియు వేదికలతో రైతులతో సంప్రదింపులు జరపాలని సుప్రీంకోర్టు కూడా కోరింది. రైతు నాయకుడు జగ్జిత్ సింగ్ దల్లేవాల్ ప్రాణాలను కాపాడేలా కేంద్రప్రభుత్వాన్ని ఆదేశించాలని, ఢిల్లీకి పాదయాత్ర చేస్తున్న రైతులపై అణచివేత, బాష్పవాయువు ప్రయోగాలు ఆపాలని, గౌతం బుద్ధ నగర్‌లోని లక్సర్ జైలులో ఉన్న రైతులందరినీ విడుదల చేయాలని, తప్పుడు అభియోగాలను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాము. ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మక రైతుల పోరాటం నేపథ్యంలో మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేసింది 9 ఆగస్టు 2024న దేశవ్యాప్తంగా వ్యవసాయంపై కార్పొరేట్ నియంత్రణకు వ్యతిరేకంగా రైతులు నిరసనను తెలియజేశారు. పోరాటాలపై రైతు సంఘాలతో చర్చలు జరపడానికి ప్రధాన మంత్రి శ్రీ. నరేంద్ర మోడీ సిద్ధంగా లేరు. పైగా, శాంతియుత ప్రదర్శనలు నిర్వహిస్తున్న రైతులపై టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లు, వాటర్ ఫిరంగులు మరియు వందలాది మంది రైతులను జైళ్లలో పెట్టడం ద్వారా పంజాబ్



మరియు ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాగ్రేటర్ నోయిడాలోని శంబు మరియు ఖనూరి సరిహద్దుల్లో రైతుల పోరాటాలను క్రూరంగా అణిచివేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది అత్యంత దురదృష్టకరం. కొత్త జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం మూడు వ్యవసాయ చట్టాలను దొడ్డి దారిన అమలు చేయాలనే కార్పొరేట్ ల వ్యూహంలో భాగం. పంజాబ్, హర్యానాలోని తిశిలీది మార్కెట్‌లలో పంటల సేకరణను అడ్డుకోవడానికి గత రెండేళ్లలో ప్రయత్నాలు చేస్తున్నారు, ఆహార సబ్సిడీపై నగదు బదిలీని ప్రోత్స హించడం ద్వారా నీది।ని నిర్వీర్యం చేయడం, ఆహార సబ్సిడీని రూ. 60,470 కోట్లు, ఎరువుల సబ్సిడీ రూ. 62,445 కోట్లు గత మూడు వరుస సంవత్స రాలలో తగ్గించింది .దేశంలో పరిమితంగా అమలవుతున్న లీళీశి, ఆహార భద్రత వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కార్పొరేట్ శక్తులు ప్రయత్నిస్తున్నాయి. కార్పొరేట్ శక్తులు భారతదేశంలోని శ్రామిక ప్రజలను సవాలు చేస్తున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు మాత్రమే సేవ చేసేందుకు పూనుకుంటున్నది. తక్షణమే ఈ డిమాండ్ లను పరిష్కారించాలని ఆయన అన్నారు.

# 30 న నిరసన కార్యక్రమం జయప్రదం చేయండి

నేరేడుచర్ల డిసెంబర్ 28 ప్రభాతవార్త..

అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా వెంటనే రాజీనామా చేసి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న జిల్లా. మండల. గ్రామాలలో వామపక్ష పార్టీల పిలుపుమేరకు నిర్వహించే నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కోదాడ హుజూర్నగర్ సంయుక్త కార్యదర్శి వాసపల్లయ్య కోరారు. నేరేడుచర్ల లో శనివారం జరిగిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరసన కార్యక్రమంలో పాల్గొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, రైతు సంఘ జిల్లానాయకులు అంబటి బిక్షం, సైదులు, రజాక్, విజయ్, హుజూర్ నగర్ నియోజకవర్గ మహిళా సంఘం నాయకురాలు సిహెచ్. లక్ష్మి పావని, శ్యామల, సత్తెమ్మ, మాలాంబి నాగేంద్ర సయ్యద్ తదితరులు పాల్గొన్నారు

# ఏకశిలా జూనియర్ కళాశాల యజమాన్యం పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ప్రభాతవార్త సుబేదారి:గత

బుధవారం రోజు ఏకశిలా జూనియర్ కళాశాల హాస్టల్ లో గుగులోతు శ్రీదేవి ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై ఈరోజు అనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. కలెక్టర్ గారు స్పందిస్తూ సమగ్ర విచారణ జరిపిస్తా అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారితో తెలంగాణ మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు బొల్లి కొండ వీరేందర్, గివిళీనీ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్ మాట్లాడుతూ చదువుతోనే ఉన్నంత స్థాయికి చేరుకోవచ్చని భావించి పల్లెటూరు నుంచి పట్టణంకు విద్యను అభ్యాసించటానికి వస్తున్నారు విద్యార్థులు. పిల్లలను బాగా చదివించాలని వారి జీవితం బాగుపడాలని ఎన్ని డబ్బులు అయినా ఖర్చుపెట్టి ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివిస్తున్నారు తల్లిదండ్రులు. కళాశాలలో చేర్చుకునే సమయంలో వసతులు, సౌకర్యాలు బాగుంటాయి భోజనము మరియు కొంతమంది మాత్రమే రూమ్ లో ఉంటారు చదువుకోటానికి ఏమి ఇబ్బందులు ఉండవు అని మాయమాటలతో విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు ప్రైవేట్ యజమాన్యం. ఏకశిలా జూనియర్ కళాశాల యాజమాన్యం తీరుపై పలు అనుమానాలు ఉన్నాయి. ఏకశిలా యజమాన్యం నడిపిస్తున్న జూనియర్ కళాశాలకు సంబంధించిన హాస్టల్స్ కు ఎలాంటి పర్మిషన్స్ లేవు. ఫుడ్ సేఫ్టీ అధికారుల నుంచి గాని, బిజూలీది అధికారులు నుంచి గాని ఎలాంటి పర్మిషన్లు లేకుండా అక్రమంగా నడిపిస్తున్నారు. కాబట్టి ఏకశిలా జూనియర్ కాలేజ్ యజమాన్యం (గౌరు తిరుపతిరెడ్డి) పై చట్టరీత్యా చర్యలతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో తెలుగు యువత పరకాల ఇంచార్జ్ నరేష్, బిసి అజిత్ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు పంజాల రేవంత్, రామ్మోహన్, శివకుమార్ తదితరులు కలిశారు

## సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలంటూ ఉద్యోగులతో పాటు చిన్నారుల ఆట పాట

! ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం) డిసెంబర్ 28

: జిల్లా కేంద్రం హన్మకొండలోని జయశంకర్ పార్క్ వద్ద సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు వినూత్న రీతిలో, తమ పిల్లలతో ఆట పాట నిర్వహించారు. సమగ్ర ఉద్యోగులందరూ సమైక్యంగా ఉండాలని, గత 18 సంవత్స రాలుగా వెట్టి చాకిరి చేస్తున్నామని, తమ డిమాండ్లను ఆమోదించే వరకు నిరసన కార్యక్రమాలు ఉంటాయని చిన్నారి పాట రూపంలో తెలియపరిచారు. తమ సర్వీస్ వెంటనే క్రమబద్ధీకరించాలని, తక్షణమే పే స్కేల్ అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు కోరారు.

# మాట నిలబెట్టుకున్న మంత్రి

కొత్తగూడ డిసెంబర్ 28 ప్రభాత వార్త :



మండల కేంద్రం గాంధీనగర్ లోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో బుధవారం రోజు తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు గ్రామీణభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీ ధనసరి అనసూయ సీతక్క గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థుల తో మాట్లాడారు ఈ సందర్బంగా పాఠశాల విద్యార్థుల గురుకులంలో నీటి సమస్య ఉందని మంత్రి సీతక్క దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి మాట్లాడుతూ అతి త్వరలో నే మీకు నీటి సమస్య తీరుస్తామని ఆ బాధ్యత కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్ చేపిస్తారని విద్యార్థులతో మంత్రి సీతక్క అన్నారు. మాట ఇచ్చిన మూడు రోజులు కాకముందే మల్లెల రణధీర్ ఆధ్వర్యంలో శనివారం రోజు బోర్ వేయించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సీతక్క మాట ఇచ్చారు అంటే కచ్చితంగా పని చేస్తారని అనడానికి ఇదొక నిదర్శనం అని సర్కార్ చేతల ప్రభుత్వం అని రణధీర్ అన్నారు. ఈ కార్యక్రమం లో గురుకులం ప్రిన్సిపాల్ కల్పనా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు గుమ్మడి సమ్మయ్య, వజ్జ బాలరాజు, సిరిగిరి సురేష్, ఈర్ప చందు, బోరు శీను, గురుకుల పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రిజర్వేషన్‌ను వ్యతిరేకించిన కేయూ విద్యార్థి సంఘాలు

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 28 ప్రభాతవార్త :
ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్‌వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో తీవ్రమైన నష్టం జరుగుతుందని సమాజంలో వెనుకబడి ఉన్న బడుగు బలహీన వర్గాలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల ఆర్థికసామాజిక రాజకీయ రంగాలలో తీవ్రనష్టం జరుగుతుందని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని వివిధ విద్యార్థి సంఘలనాయకులు అన్నారు. కాకతీయ యూనివర్సిటీ ఎస్‌డీఎల్‌సీఈలోనీ జాఫర్ నిజాంసెమినార్ హాల్లో జరిగిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వల్ల ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వర్గాలకు అన్యాయం అనే అంశంపై జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఎంఎస్ఎఫ్ సీనియర్ నాయకులు



మందభాస్కర్, మందనరేష్, బొట్ల మనోహర్, హుస్సేన్‌నాయక్, గాదెపాక అనిల్‌కుమార్, అరేగంటి నాగరాజు, కామగోని శ్రావణ్, చాతర్ల సదానందం, వంశీకృష్ణ, మహారాజ్, సుభద్రశ్యామల, తిరుపతినాయక్, శ్రీధర్, బోట్ల కార్తీక్, వేణుగోపాల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి మండల కేంద్రంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎస్ ఆర్ ఆర్ అధినేత

రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 28
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ప్రగతి స్కూల్ ఆవరణలో... టాస్ వేసి క్రికెట్ ప్రారంభిస్తున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి గారి సహాయ సహకార సారథ్యంలో నిర్వహిస్తున్న రాయపర్తి క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన... శీళిళి ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి గారు ఈ కార్యక్రమం లో తీళిళీ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మాజీ రైతు బంద్ అధ్యక్షుడు



ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ..పూస మధు,మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్ శీళిళి ఫౌండేషన్ ప్రతినిధి సురేందర్ రాథోడ్, స్థానిక మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మండల పార్టీ నాయకులు ముద్రబోయిన సుధాకర్, పోగులకొండ వేణు, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, చందు సతీష్, ఐత రవి, ఎండీ మన్నాను,..తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రథమ సంవత్సరం కాంటాక్ట్ తరగతులకు హాజరు కావాలి

### ఆచార్య సుంకరి జ్యోతి, ప్రిన్సిపాల్

: ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం)డిసెంబర్ 28:
ఈ ఆదివారం డిసెంబర్ 29 వ తేదీన అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం కాంటాక్ట్ తరగతులను నిర్వహిస్తున్నట్లు ఆర్ట్స్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు కోర్సు కోఆర్డినేటర్, అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, ఆచార్య సుంకర జ్యోతి, కోఆర్డినేటర్ నిమ్మల రాజు తెలిపారు. ఇందులో భాగంగా ప్రథమ సంవత్సరం ఎంఏ ఇంగ్లీష్, తెలుగు, హిస్టరీ, ఎకనామిక్స్, సోషియాలజీ, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అలాగే ఎమ్మెస్సీ ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ మరియు మ్యాథమెటిక్స్, ఎం కామ్, లిలి।ళ్లీ మరియు తీలి।ళ్లీ తరగతులు ఉదయం 9:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహిస్తామని విద్యార్థులు అందరూ సకాలంలో హాజరు కావలసిందిగా కోరారు.

## జాగృతి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో డ్రగ్స్ గుట్కా మత్తుపదార్థాలపై అవగాహన కార్యక్రమం

ప్రభాతవార్త సుబేదారి:



శనివారం రోజు జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ।శిళీ గారి ఆదేశాల మేరకు మధ్యాహ్నం 2:15 నుండి 4:00 గంటల వరకు సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని శాయంపేట జాగీర్దు లో టీనేజ్ విద్యార్థులు గంజాయి డ్రగ్స్,గుట్క మత్తు పదార్థాల బారిన పడవద్దని,గంజాయి అమ్మిన సేవించిన 8712584473 మొబైల్ నెంబరుకు సమాచారమందించాలని చెప్పు, చదువు యొక్క ప్రాముఖ్యత,రోడ్డు ప్రమాదాలు, డయల్100,షీ టీమ్స్, తల్లితండ్రులు చెప్పిన విధంగా నడుచుకోవాలని,మరియు సైబర్ క్రైమ్స్ గురించి వివరంగ తెలియపరుస్తు, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి తెలుపుతు పలు అంశాలపై పాటలు పాడినాము౹౹. అలాగే మ్యాజిక్ షో చేసినాము౹౹. ఈ కార్యక్రమానికి సుబేధారి శీ । ఫణి గారు,తిళీ। గార్లు ఇద్దరు,పోలీస్ కానిస్టేబుల్ ఆఫీసర్స్, స్కూల్ హెడ్ మాస్టర్ మేడమ్ గారు,టీచర్లు మరియు కళాబృందం ఇంచార్జి జూతిళీ। శ్రీమతి నాగమణి గారు, సభ్యులు,బీడ్బి విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య శిది పూల్ సింగ్ బ్జీ, శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజు, చిరంజీవి,మరియు హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, కలిపి మొత్తం 180 మంది పాల్గొన్నారు.

## బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

ప్రభాతవార్తబాలసముద్రం



:గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, కామారెడ్డి డిక్లరేషన్ పేరిట ఇచ్చిన హామీలు అమలుపరచాలని ఈరోజు హనుమకొండ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ నేతృత్వంలో సత్యాగ్రహ దీక్ష చేపట్టారు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్ అధ్యక్షత వహించగా సీనియర్ జర్నలిస్టులు గడ్డం కేశవమూర్తి ప్రారంభించారు. దీక్షకు ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరీ బుర్ల నరేందర్, సీనియర్ జర్నలిస్టు సోమ శ్రీనాథ్ దీక్షకు మద్దతు తెలిపారు. బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ బీసీలం సంఘటితంగా ఉండి పోరాటం చేస్తామని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతానికి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో ఉద్యమాలను విస్తృత పరుస్తామని తెలిపారు, జనాభాలో సగ భాగం ఉన్న బీసీలను అన్ని పార్టీలు మోసం చేస్తున్నయని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు, జనాభా ప్రాతిపదికన బీసీలకు అవకాశాలు లేక విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాలలో నష్ట పోతున్నామని అన్నారు, బడ్జెట్ లో బీసీలకు చాక్లెట్ కొనుకున్నే డబ్బులు ఇవ్వడం లేదని, 7600 కోట్ల రూపాయల ఫీజు బకాయిలు పెండుగ్ లో ఉన్నాయని, రాష్ట్రంలో బీసీ హాస్టల్స్, గురుకులాలలో విద్యార్థులు ప్రాణాలు పోతున్నాయని కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు, బీసీల పట్ల రేవంత్ రెడ్డి మోసపూరిత వైఖరి మార్చుకోవాలని అన్నారు. కూడా మాజీ చైర్మన్ సుందర్ రాజు యాదవ్, అల్ ఇండియా ఓబీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్, ౹౹ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం బుట్టి శ్యామ్ యాదవ్, వడ్లకొండ వేణు గోపాల్, బీసీ ఉద్యోగుల సంఘం సందె మల్లయ్య, బీసీ ఐక్య సంఘర్షణ సమితి అధ్యక్షులు ఎదునూరి రాజమోళి, బి ఆర్ ఎస్ నాయకురాలు పుస్పిత లయా, గౌడ సంఘం అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యాసబట్టు మధుసూదనా రాజు, ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ జినుకల లక్ష్మణరావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు గజవెల్లి మనోహర్, రాష్ట్ర కార్యదర్శి బోయిని సంపత్ ముదిరాజ్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఖ్యాతం మహేందర్, ములుగు జిల్లా అధ్యక్షులు ఊరకొండ మురళి గౌడ్, హనుమకొండ డివిజన్ అధ్యక్షులు మహేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కేయు మహిళల ఖోఖో జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 28 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ మహిళల ఖోఖో జట్టును ఎంపిక చేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య వై వెంకయ్య శనివారం ఒకప్రకటనలో తెలిపారు. కాలికట్‌లోని యూనివర్సిటీ ఆఫ్ కాలికట్ నిర్వహించే పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని క్రీడా కార్యదర్శి తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు వైస్ ఛాన్సలర్ ఆచార్య కే . ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అభినందనలు తెలిపారు.

## ఏబీవీపీ రాష్ట్ర మహాసభలు విజయవంతం

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 28 ప్రభాతవార్త :
కాకతీయ విశ్వవిద్యాలయంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన



సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పూజిత మాట్లాడుతూ సిద్దిపేటలో జరిగిన 43వ అఖిల భారత విద్యార్థి పరిషత్ మహాసభలు విజయవంతమైనట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ స్థితి ప్రభుత్వ స్థితి అదేవిధంగా గురుకులాలపై తీర్మానాలు చేశారన్నారు. రాష్ట్రంలోని గురుకులాల్లో విద్యార్థులు పిట్టల్లా రాలిపోయినా కనీసం స్పందన కూడా లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, సెక్రెటరీశివ, హరికృష్ణ, ఈశ్వర్, విష్ణు, సాయిప్రియ, అఖిల్, అభి, ఫణీంద్ర, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైలారం గ్రామంలో పెద్దమ్మ తల్లి గుడికి భూమి పూజ ప్రారంభించిన ముదిరాజులు

### పాల్గొన్న ఎస్ ఆర్ ఆర్ అధినేత

రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 28 రాయపర్తి
మండల కేంద్రంలోని మైలారం గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి గుడి నిర్మాణం కోసం ముదిరాజులు పెద్ద ఎత్తున బయలుదేరి భూమి పూజ నిర్వహించారు. పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణంలో భాగంగా తన వంతు సహాయం చేస్తానని ఎస్ఆర్ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి భూమి పూజ చేసి, గుడి నిర్మాణం అలాగే చుట్టు ప్రహరి నా వంతు సహాయం సహాయం చేస్తా నేను చిన్నప్పటి నుంచి తిరిగిన పెద్దమ్మతల్లి గుడి వెంబడి నడుచుకుంటూ వెళ్లే వాళ్ళం పెద్దమ్మ తల్లి గుడి చూడగానే భయం అనిపించేది, ఇప్పుడు అదే పెద్దమ్మ తల్లి గుడికి నేను భూమి పూజ చేసి నా పుట్టిన ఊరు యొక్క రుణం తీర్చుకున్నట్టు అనిపిస్తుంది. ముదిరాజులకు నేను ఎల్లవేళలా అండగా ఉంటానని తెలియజేస్తున్నానని మాట ఇచ్చారు. త్వరలో పూర్తి ఏ విధంగా అన్ని సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో, మైలారం గ్రామస్తులు, ఈదులకంటి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, ముదిరాజ్ సంఘం సభ్యులు, బోయిని కుమార్, బోయిని పెద్ద కుమార్, కుక్కల శ్రీను, కుక్కల కళ్యాణ్, ముదిరాజ్ సంఘం ఆడబిడ్డలు వివిధ గ్రామాల నుంచి ముదిరాజ్ బంధువులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ఆదేశాలతో మొదలైన రోడ్డు మరమ్మతు పనులు

చొప్పదండి ప్రభాతవార్త

కరీంనగర్ నుండి రాయపట్నం రహదారి గుంతల మయంగా మారి ప్రమాదాలకు నెలవుగా మారిందని తక్షణమే మరమ్మతులు చేపట్టాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఉన్నత అధికారులను ఆదేశించడంతో మరమ్మతు పనులను వెంటనే చేపట్టారు ఈ మేరకు కొలిమి కుంట చొప్పదండి పట్టణంలో పలు ప్రాంతాలలో గుంతలుగా మారిన రోడ్డుపై తారుపోస్తూ రోడ్డు మరమ్మతు పనులను వేగవంతం చేశారు చొప్పదండి పట్టణంలో రోడ్డు డివైడర్ పనులు అర్ధాంతంగా నిలిచిపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి దీనికి తోడు రోడ్డు గుంతల మయం కావడంతో రోడ్డుపై ప్రయాణించాలంటేనే వాహన చోదకులు భయపడుతున్నారు గుంతలుగా ఏర్పడిన ప్రదేశాలలో ద్విచక్ర వాహనాలు పల్టీలు కొట్టి ఎందరో గాయాల పాలైనారు నేనే పద్యంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు లతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు రోడ్డు పరిస్థితిని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



కు తెలిపారు ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే స్వయంగా వచ్చి రోడ్డుపై ఉన్న గుంతలను పరిశీలించారు అనంతరం వెంటనే ఉన్నతాధికారులను తక్షణమే మరమత్తు పనులను చేపట్టాలని ఆదేశించారు ఆయన ఆదేశాల మేరకు పనులు వేగవంతంగా జరుగుతున్నాయి సెంట్రల్ లైటింగ్ పనులు కూడా పూర్తి చేయాలని పలువురు పట్టణవాసులు కోరుతున్నారు

## విద్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

చొప్పదండి ప్రభాతవార్త



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చొప్పదండి నగర శాఖ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర కార్యదర్శి వరుణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలో విద్యవ్యవస్థను నిర్వీర్యం చేస్తే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని అలాగే కొనసాగించి విద్యార్థుల కు తీవ్ర అన్యాయం చేస్తుందని ఏబీవీపీ చొప్పదండి నగర కార్యదర్శి వరుణ్ ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఆర్థిక సామాజిక అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం నేడు పాలకుల స్వార్థపూరిత ఆలోచనల వల్ల ఆర్థిక సంక్షోభంతో సతమతమవుతుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ హాస్టల్లు సమస్యల కుంపటిలా మారాయని అన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా.. ఏబీవీపీ నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. అలాగే సిద్దిపేట పట్టణంలో ఈనెల 23 24, 25వ తేదీలలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో విద్యా రంగ సమస్యల పై ఆమోదించిన తీర్మానాలను ప్రభుత్వానికి పంపిస్తామన్నారు.

## సన్మార్గంలో ప్రయాణిస్తే ఉజ్వల భవిష్యత్తు..

ఎక్సైజ్ రూరల్ ఎస్సై విజయభాస్కర్

**చొప్పదండి ప్రభాతవార్త** నేటి యువత సన్మార్గంలో ప్రయాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ సీఐ విజయభాస్కర్ అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మత్తుపదార్థాలపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు మత్తు పదార్థాలను కొందరు విద్యార్థులు యువత సేవిస్తూ వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని విద్యార్థులకు సూచించారు గంజాయి లాంటి పదార్థాలకు బానిసలు కావద్దని వాటిని సేవించిన విక్రయించిన జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు ప్రతి విద్యార్థి ప్రతి యువకుడు నిర్దిష్ట ప్రణాళికను ఏర్పాటు చేసుకొని భావి జీవితం



కోసం కృషి చేయాలని సూచించారు చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులకు విద్య బోధించిన ఉపాధ్యాయులకు కీర్తిని గడించే పనులను చేయాలని సూచించారు అనంతరం. జిల్లా కలెక్టర్ సూచన మేరకు పాఠశాలలో కాన్షియస్నెస్ క్లబ్ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఎక్సైజ్ సిబ్బంది ప్రశాంత్, శ్రీలత తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు

## లక్కీడ్రా లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం

**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన లక్కీడ్రా లో గెలుపొందిన విజేతలకు బహుమతు లను ప్రధానం చేశామని ఆలయ కమిటీ చైర్మన్ బొడిగె వెంకటేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి ఎలక్ట్రిక్ బైక్ బొమ్మ శ్రీనివాస్ అందుకోగా రెండవ బహుమతి టీవీ కట్టెకొల పద్మ 3వ బహుమతి హోమ్ థియేటర్ గడ్డం మహేశ్వర్ మరియు 15 కన్సోలేషన్ బహుమతులను గెలుపొందిన వారికి అందించడం జరిగిందని వారు తెలిపారు. లక్కీడ్రాలో పాల్గొన్న మరియు ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయ వంతం చేసిన అయ్యప్ప భక్తులు, స్వాములకు పేరు పేరున ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గొల్లపెల్లి శ్రావణ్ కుమార్ ఆలయ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్య నారాయణ, కోశాధికారి దండె సత్యానందం ఉపాధ్యక్షులు ఎన్నం మునిందర్, బొడిగె వెంకన్న, మునిగాల సుధాకర్, ఎలిగేటి రాములు, పోరండ్ల భాస్కర్, మామిడాల నిరంజన్, చల్ల శివారెడ్డి, భైరగోని కిట్టుగౌడ్ అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.



## మా టీచర్స్ మాకు కావాలని కస్తూర్బా విద్యార్థుల నిరసన

మల్యాల, ప్రభాతవార్త



మా టీచర్లు మాకు కావాలంటూ మల్యాల కస్తూర్బా పాఠశాల విద్యార్థులు శనివారం వినూత్నంగా నిరసన చేపట్టారు, గత 12 రోజులుగా కస్తూర్బా పాఠశాల ఒప్పంద ఉపాధ్యాయులు , స్వయం శిక్ష అభియాన్ ఉద్యోగుల ధర్నాలో పాల్గొంటుండగా, జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు మండలం లోని సమీప పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులను విద్యార్థులకు బోధన అంతరాయం కలగకుండా కస్తూర్బా కు డిప్యూటేషన్ పై పంపించారు, అయితే విద్యార్థులు మాత్రం తమకు తమ టీచర్లే కావాలంటూ, ఇతర ఉపాధ్యాయులు వద్దనినిరసన తెలిపారు, ఈ సందర్భంగా డిప్యూటేషన్ పై వచ్చిన టీచర్లను క్లాసులకు రానివ్వకుండా విద్యార్థులంతా మూకుమ్మడిగా నిరసన కు దిగడంతో, విషయం తెలుసుకున్న ఎంఈఓ జయసింహారావు వెళ్లి విద్యార్థులకు నచ్చజెప్పారు, దీనితో వారు తమ నిరసనను విరమించుకున్నారు

# చొప్పదండి వార్త



## కోరెం లో ఆటల పోటీల నిర్వహణ

బోయినిపల్లి, ప్రభాతవార్త:



బోయినిపల్లి మండలం కోరెం గ్రామంలో మార్తాండ రావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మార్తాండ రావు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెన్నాడి రాజ్య లక్ష్మి, మాజీ ఎంపిటిసి డబ్బు మమత సుజన్ రెడ్డి , ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, డాక్టర్ చెన్నాడి అమిత్ కుమార్, రామారావు ఆనంద రెడ్డి స్వామి రెడ్డి సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అపస్మారక స్థితిలో ఉన్న భక్తుడిని కాపాడిన పోలీసులు

మల్యాల, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం చెక్ పోస్ట్ వెనకాల శనివారం గుర్తుతెలియని ఓ భక్తుడు(40) అపస్మారక స్థితిలో పడి ఉన్న విషయాన్ని ప్రత్యక్షులు చూసి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, అక్కడ విధులు నిర్వహిస్తున్న ఔట్ పోస్ట్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు సిబ్బంది కలిసి సదరు వ్యక్తిని 108 అంబులెన్స్ రప్పించి జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు, ప్రాణాపాస్థితిలో ఉన్న వ్యక్తి ని సకాలంలో ఆసుపత్రికి తరలించడం వల్ల ఆయన ప్రాణాల నుంచి బయటపడ్డాడు, కాగా సదరు వ్యక్తి మంథని మండలం ధర్మారం గ్రామానికి చెందిన నరసయ్యగా గుర్తించినట్లు జగిత్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లుఏఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు,

## సమస్యలు పరిష్కరించాలని టోకెన్ సమ్మె

**మల్యాల, ప్రభాతవార్త** అపరిష్క ృతంగా ఉన్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర సిఐటియు ఇచ్చిన రెండు రోజుల టోకెన్ సమ్మె లో భాగంగా శనివారం మల్యాల మండల పరిషత్ కార్యాలయం ముందు పంచాయతీ కార్మికులు నిరసనలో పాల్గొన్నారు , రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలలో వివిధ క్యాడర్లో పనిచేస్తున్న 60 వేల మంది పంచాయతీ కార్మికులను రెగ్యులర్ ఉద్యోగుల గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు, అనంతరం మండల పంచాయతీ అధికారి ప్రవీణ్ కుమార్ కి పంచాయతీ కార్మికులు వినతిపత్రం అందజేశారు, కార్యక్రమంలో సిఐటియు నాయకురాలు దేవమ్మ మండల శాఖ అధ్యక్షులు కోరేపు మల్లేశం, నాయకులు గసికంటి శ్రీనివాస్, బోనాల మల్లేశం ,కమిటీ సభ్యులు ఉప్పరి రవి, నర్సమ్మ, దప్పు రవి పాల్గొన్నారు,



# ఘనంగా కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి వర్ధంతి వేడుకలు

## నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:
సాయుధ తెలంగాణ రైతాంగ పోరాట వీరుడు కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి 45వ వర్ధంతి సందర్భంగా వేములవాడ బ్రిడ్జి సమీపంలోని అమరవీరుల స్తూపం వద్ద సిపిఐ నాయకులు కడారి రాములు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కడారి రాములు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బద్దం ఎల్లారెడ్డి పలుమార్లు ఎమ్మెల్యేగా, ఎంపీగా విజయం సాధించి ఈ ప్రాంత పేద ప్రజల హక్కుల కోసం పోరాటం చేశాడని కొనియా డారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపిచ్చి,పేద ప్రజలకు,రైతులకు వేల ఎకరాల భూములు పంచిన ఘన చరిత్ర కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి దని,ఆయన పోరాటాలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కార్యదర్శి గాజుల పోశెట్టి,



ఎల్లదేవరాజు,శ్రీరాముల నర్స య్య,కోరేపు క్రాంతి,ఎడవెల్లి శ్రీను,పెంట మల్లయ్య,నాగినిశ్రీను తదితరులు పాల్గొన్నారు

# గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## -తహశీల్దార్ శ్రీనివాస్

చందుర్తి డిసెంబర్ 28 ప్రభాత వార్త:
గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని చందుర్తి తహసిల్దార్, గ్రామ ప్రత్యేకాధికారి శ్రీనివాస్ అన్నారు, చందుర్తి మండలం బండపల్లి, కిష్టంపేట గ్రామాల్లో శనివారం గ్రామసభను నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామాల్లో విష జ్వరాలు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, రాత్రిపూట వీధిలైట్లు తప్పకుండా వెలిగేలా చూడాలన్నారు, గ్రామాల్లో నూతన పనులు చేపట్టుటకు స్థానికుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు, స్థానిక నర్స రీలో పండ్ల మొక్కలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు,



గ్రామస్థాయి ఉద్యోగులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన ఎండిన వృక్షం

## - తొలగించిన గ్రామస్తులు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ బొల్లారం గ్రామంలోని గ్రామపంచాయతీ ప్రధాన వీధిలో ఎండి పోయి ప్రమాదకరంగా మారిన వృక్షాన్ని శని వారం గ్రామ స్తులు ట్రాక్టర్ సహాయంతో ఎవరికి ఇబ్బంది కలగ కుండా తొలగించారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా చెట్టు పూర్తిగా ఎండిపోవడంతో పాటు వచ్చిపోయే వాహనాలకు ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు కూలి ఎవరి పైన పడుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో ఎలాంటి ప్రమాదం జరగకముందే ముందు జాగ్రత్త చర్యగా తొలగించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇరువాల మల్లేశం, హెల్పర్ దేవరాజు, గ్రామ యువకులు మూర్గం అనిల్, గోవర్ధన్, శ్రీను, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కావొద్దు

చందుర్తి,డిసెంబర్ 28 ప్రభాతవార్త:



విద్యార్థులు పరీక్షల్లో మానసిక ఒత్తిడికి గురి కావద్దని దేశ ప్రగతికి విద్యార్థులే మూల స్తంభాలని ఆర్ట్ ఫుల్ నెస్ శిక్షణ నిపుణులు మంచాల గణేష్ అన్నారు,శనివారం చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోటీ పరీక్షల్లో భయం అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు వెళ్తే ప్రగతి సాధిస్తారు అన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడిని జయించాలంటే యోగా,ధ్యానం తో పాటు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదివితే మంచి స్థాయికి చేరుకుంటారని తెలిపారు, ఈ కార్యక్రమంలో శిక్షణ నిపుణులు మోహన్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. గ్రామం లోని ప్రధాన కూడలి వద్ద మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. దేశ ఆర్థిక వ్యవస్థ పతనావస్థ స్థితికి చేరుకున్న సందర్భంగా తన ఆలోచన విధానంతో భారీ సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ఆర్థికంగా ముందుకు తేవడంలో ఎంతో కృషి చేశారని కొనియాడారు. మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు పిల్లి కనకయ్య తో పాటు రుద్రవరం గ్రామస్తులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు

# స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు తుది జాబితా జనవరి 6 న ప్రకటిస్తాం

## వేములవాడ ఆర్డీవో ఎస్.రాజేశ్వర్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:
స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ తుది జాబితా జనవరి 6వ తేదీన ప్రకటిస్తామని వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్ రాజేశ్వర్ తెలిపారు. వేములవాడ తహసిల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు ఓటరుగా నమోదు చేసుకున్న పట్టభద్రుల మరియు టీచర్స్ ఓటరు తుది జాబితాను డిసెంబర్ నెల 30 న ప్రకటించబడునని ఆర్డీఓ తెలిపారు స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు నమోదు జాబితాను జనవరి 6 న ప్రకటిస్తామని వివరించారు ఈ సమావేశంలో పార్టీల ప్రతినిధులు వి.నిత్యానందరావు , పొలాస నరేందర్, పిన్నింటి హన్మాండ్లు, సి.హెచ్.రామస్వామి గౌడ్, తహశీల్దార్ ఎస్. మహేష్ ,ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

# పంట పొలాల క్షేత్ర స్థాయి సందర్శన

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం మామిడిపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 8, 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు గ్రామంలోని పంట పొలాలను శనివారం క్షేత్ర స్థాయిలో సందర్శించారు. పాఠ్యాంశ బోధనలో భాగంగా వ్యవసాయ పనులు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పని ముట్లు ఉపయోగించి వ్యవసాయం చేసే పద్ధతులను ఈ సందర్భంగా తెలుసుకున్నారు. అంతేగాకుండా పంట మార్పిడి, మిశ్రమ పంటలు, పంటలకు సంక్రమించే తెగుళ్లు, నివారణ పద్ధతులను, నీటి పారుదల పద్ధతులను గురించి విద్యార్థులకు ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాస్, జీవ శాస్త్ర ఉపాధ్యాయులు ఎస్.సదానందం, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు వి.రవి, రమేష్ తదితరులున్నారు.

# ధనుర్మాసం సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ విలీన గ్రామం నాంపల్లి లోని అతి పురాతన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా శనివారం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ఇష్టమైన రోజు శనివారం పైగా ధనుర్మాసం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి పూజలు నిర్వహించి, ధ్వజస్తంభం వద్ద దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆలయ అర్చకులు ఉదయం స్వామివారికి అభిషేకం, అష్టోత్తరం, గోదా దేవి అమ్మవారికి తిరుప్పావై ప్రవచనం, కుంకుమార్చన, 13వ పాశురం ,విన్నపం ,కుంకుమార్చన తదితర పూజలను నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ఎమ్మార్పీఎస్ మండల కార్యాలయం ప్రారంభం

చందుర్తి డిసెంబర్ 28 ప్రభాతవార్త
చందుర్తి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కార్యాలయాన్ని శనివారం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు శంకరయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాట ఫలితంగా ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు నెలలు గడిచిన కాలయాపన చేస్తున్నారే తప్ప ఆ దిశగా కార్యాచరణ చేయడం లేదని అన్నారు, మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా మరో పోరాటానికి మాదిగలంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుండా థామస్, ఆవు నూరి ప్రభాకర్, జిల్లా కన్వీనర్ ఎలగందల బిక్షపతి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కానాపురం లక్ష్మణ్, దుమ్మ అంజయ్య, లింగంపల్లి బాబు,లింగంపల్లి వెంకటి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# దిగజారుడు రాజకీయాలు ఇకనైనా మానుకో

**-పుట్ట మధుకు తిరుపతి యాదవ్ మాస్ వార్నింగ్ ...!**

రామగిరి ప్రభాతవార్త:



రాజకీయంగా ఎదుర్కోలేక రోజురోజుకు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధును బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్ విమర్శించాడు. ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకున్న తోట్ల తిరుపతి యాదవ్ ను పరామర్శించడానికి మంత్రి శ్రీధర్ బాబు తోపాటు మరి కొంతమంది నాయకులు, ఉన్నతాధికారులు పరమర్శించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుతోపాటు అధికారులకు తిరుపతి యాదవ్ శాలువా కప్పి మర్యాద పూర్వకంగా సన్మానించుకున్నాడు. ఈ అంశాన్ని రాజకీయ కోణంలో చూసి మంత్రి శ్రీధర్ బాబును, తమలాంటి నాయకులను ఏదో ఒకటి అనాలని, బురదజల్లే ప్రయత్నం చేయాలని రోజురోజుకు దిగజారుతున్న పుట్ట మధును చూసి ప్రజలకు విసుగు కలుగుతుందని తిరుపతి యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ ఉన్నత అధికారులు తన ఇంటికి వచ్చిన సందర్భంగా గౌరవంతో, మర్యాదతో, సంస్కారవంతంగా శాలువాతో సన్మానించుకోవడం కనీస మర్యాద అని, ఈ మాత్రం కూడా తెలియని పుట్ట మధు ఎమ్మెల్యేగా, జడ్పీ చైర్మన్గా పదవులు అలంకరించినందుకు సిగ్గుపడాల్సిన అవసరం ఉందన్నారు. పూటకో పార్టీ మారిన నువ్వు, నమ్మిన నాయకుడికి వెన్నుపోటు పొడిచిన నువ్వు, బీసీ నినాదం అని గెలిచి బీసీ ప్రజా ప్రతినిధులను అనగదొక్కిన నువ్వా నాకు నీతులు చెప్పేది అని విమర్శించారు. నమ్ముకున్న నాయకుని కోసం 30 సంవత్సరాలుగా ఒకే పార్టీలో ఒకే నాయకుని దగ్గర పనిచేస్తున్న నాపై నువ్వు మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందన్నారు. ప్రతిరోజు శ్రీధర్ బాబు జపం చేయందే నీకు పూట గడవదని నియోజకవర్గానికి తెలుసన్నారు. ఇకనైనా శ్రీధర్ బాబు పైన, మాలాంటి నాయకుల పైన బురదజల్లే ప్రయత్నాలు మానుకోకపోతే రాజకీయంగా నీకు తగిన బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరించారు.

---

# ప్రతిమ హాస్పిటల్ సేవలను వినియోగించుకోండి

**-ఆసుపత్రి ఉచిత బస్సు పునరుద్ధరణ**

రామగిరి ప్రభాతవార్త:

కరీంనగర్ ప్రతిమ ఆసుపత్రి సేవలు వినియోగించుకోవాలని ఆస్పత్రి మార్కెటింగ్ మేనేజర్ కే. కౌశిక్, అసిస్టెంట్ మేనేజర్ రాజేందర్ లు కోరారు. శనివారం రామగిరి మండలంలో పలు గ్రామాలలో మార్కెటింగ్ టీం పర్యటించి ఆసుపత్రి సేవల గురించి తెలియజేశారు. మంథని పరిసర ప్రాంత ప్రజలకు గత కొద్ది రోజులుగా ప్రతిమ ఆసుపత్రి ఉచిత బస్సు నిలిపివేయడం జరిగింది. తిరిగి ఈ నెల 26 వ తేదీ నుండి పునరుద్ధరించబడిందని తెలిపారు.. కావున ప్రతిమ ఆస్పత్రి ఉచిత బస్సులో వచ్చే పేషెంట్లు ప్రతిరోజు ఉదయం 8 గంటలకు మంథని ఫైర్ స్టేషన్ వద్దకు రాగలరు. తమ వెంట రేషన్ కార్డు తెలుపు కార్డు తీసుకొనిరాగలరు. మరిన్ని వివరాలకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సదానందం 9705309496, పౌండేషన్ రాజు కుమార్ 6281840860 నంబర్లను సంప్రదించగలరని తెలిపారు. ప్రతిమ హెల్త్ ప్యాకేజీల కింద తల్లి బిడ్డ సంరక్షణ పథకం, గ్యాస్ట్రోఎంటరాలజీ హెల్త్ ప్యాకేజ్, హార్ట్ హెల్త్ ప్యాకేజ్, డయాబెటిక్ హెల్త్ ప్యాకేజ్, యూరాలజీ హెల్త్ ప్యాకేజీలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షనర్లకు మెడికల్ సౌకర్యం



కలదని తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రెస్ క్లబ్ నాయకులు పీవీరావు, కొండ్ర సుకుమార్, కాపర్తి అభిలాష్, స్థానిక నాయకులు బుడిగే క్రాంతి, ఒర్రె సురేష్, చిలువేరివెంకటేష్, ప్రతిమ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ జనగామ. సదానందం, నాగరాజు, రాజకుమార్, సైయ్యుదు హఫీజ్ పాల్గొన్నారు.

---

# సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంకు ఏర్పాట్లు

**నేడు 250 మందితో సమావేశం**

రామగిరి ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ లో ప్రకృతి కి విరుద్ధంగా 30 నుంచి 40 సంవత్సరాలు ఉద్యోగాలు నిర్వహించి పదవి విరమణ(రిటైర్డ్) పొందిన ఉద్యోగులందరు ఒకే తాటిపైకి రావాలనే ఉద్దేశ్యం తో కొందరు రిటైర్డ్ ఉద్యోగుల నుండి ఈ ఆలోచన ఉద్భవించింది. దీనితో ఆర్జీ3, ఏపిఎ డివిజన్ లకు చెందిన కొందరు రిటైర్డ్ ఉద్యోగులు ఒక వాట్స్ అప్ గ్రూప్ ను క్రియేట్ చేశారు. దీనికి భారీ స్పందన లభించింది. విశ్రాంతి ఉద్యోగులు అందరు ఆదివారం జరిగే ఆత్మీయ సమ్మేళనానికి హాజరు కావాలని గ్రూప్ లో మెసెజ్ పెట్టారు. దీనికి అనుకున్న దానికన్నా భారీ స్పందన లభించింది. సుమారు 250 మంది రిటైర్డ్ ఉద్యోగులు వివిధ ప్రాంతాల నుండి ఈ ఆత్మీయ సమ్మేళనానికి వస్తున్నారు. ఒక్కొక్కరు తమ వంతుగా రూ.1000/ చెల్లించారు. సెంటినరీ కాలనీ లోని జేఎన్టీయూ కళాశాల ప్రాంతం లో ఉన్న సాయిరాం గార్డెన్ లో ఈ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నారు. దీనికి ముఖ్య అతిథులుగా ఇద్దరు జీఎంలు నరేంద్ర సుధాకర రావు, కొప్పుల వెంకటేశ్వర్లు హాజరు అవుతున్నారు. హాజరైన ప్రతి ఒక రిటైర్డ్ ఉద్యోగికి ఆయన, సతీమణి తో కూడిన ఫోటో అంటించిన ఒక మెమెంటో ను అందచేయనున్నారు. వివిధ ప్రాంతాలు,



పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విశ్రాంతి ఉద్యోగులు అందరు ఒకే చోట కలిసి తమ గత స్మృతులను నెమరువేసుకోవడం తో పాటు ప్రస్తుత సాధకబాధలు పాలు పంచుకోవడానికి ఇది ఒక వేదికగా మారుతుందని చెప్పవచ్చు.

---

# ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన

ఓదెల ప్రభాత వార్త

ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో శనివారం ఎస్సై దికొండ రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు 18 సంవత్సరాలు పైబడిన వాళ్లే నిబంధనలు పాటిస్తూ ఆటో నడపాలన్నారు. ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని, మద్యం తాగి ఆటో నడపరాదన్నారు. 3)ఆటో పేపర్స్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, ఆటోలో అనుమాన వ్యక్తులు ప్రయాణం చేసిన యెడల పోలీసులకు వెంటనే తెలియజేయాలన్నారు. పోలీసు స్టేషను పరిధిలో ప్రతి ఒక్క ఆటోకు టాప్ నెంబర్ ను ఆటో యజమానులు తప్పకుండా వేసుకోవాలి. నిబంధనలు ఉల్లంఘించి ఆటోలు నడిపిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ రమేష్ తెలిపారు. అనంతరం వికలాంగులకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న డ్రైవర్ రంగు ఆనంద్ కు శాలువా కప్పి సన్మానించినారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



---

# ఐకేపీ కార్యాలయంలో మహిళా శక్తి కార్యక్రమాలపై సమావేశం

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త :

జగిత్యాల రూరల్ అర్బన్ మండల సమాఖ్యల సమావేశం మండల ఐకేపీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు మహిళా శక్తి కార్యక్రమాలు వేగవంతం చేయాలని నిర్దేశించిన టార్గెట్ ప్రకారం బ్యాంక్ లింకేజీ పూర్తి చేయడం స్త్రీ నిధి ద్వారా పాడి గేదెల కొనుగోళ్ళు పై చర్చించారు ఈ సమావేశంలో ఎపియం వోదెల గంగాధర్ సి. సి. లు రవీందర్ సాగర్ గంగారాం శ్రీనివాస్ అన్నపూర్ణ మండల సమాఖ్య అధ్యక్షురాలు మారు సత్తవ్వ అక్షర మండల సమాఖ్య అధ్యక్షురాలు దేశావేని గంగా భవాని పాల్గొన్నారు.

---

మంథని వార్త



# మంథని కోర్టుల ఎజిపిగా ఆంజనేయులు

మంథని ప్రభాతవార్త :



మంథని సీనియర్ మరియు జూనియర్ కోర్టులకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా న్యాయవాది బొట్ల ఆంజనేయులు ను నియమించినట్లు తెలంగాణ ప్రభుత్వ లా అండ్ లెజిస్లేటర్ సెక్రెటరీ ఈ నెల 18న ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా న్యాయవాది ఆంజనేయులు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఐ.టి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే.వి.ఎల్.ఎన్. హరి బాబు, కార్యవర్గ సభ్యులు మరియు తోటి న్యాయవాదులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రతిరోజు 50 తగ్గకుండా ఇందిరమ్మ గృహాల సర్వే చేయాలి

**-డిఎల్‌పిఓ కొమ్మెర సతీష్**

రామగిరి ప్రభాతవార్త :



ప్రతిరోజు 50 ఇండ్లకు తగ్గకుండా ఇందిరమ్మ గృహాలను సర్వే పూర్తి చేయాలని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ ఆదేశించారు. శనివారం కమాన్ పూర్ మండలంలోని పెంచికల పేట గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఆయన ఆకస్మికంగా సందర్శించేసి పరిశీలించారు. అలాగే సర్వే జరుగుతున్న క్రమంలో 100 ఇంటి పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. ఈనెల 30వ తేదీ నాటికి పూర్తి చేయాలని ప్రతిరోజు సర్వేను ఉదయం ఏడు గంటలకు ప్రారంభించాలని కోరారు. సిబ్బంది సర్వే పూర్తయ్య వరకు ఎటువంటి సెలవులు పెట్టకూడదని అన్నారు. అనంతరం పారిశుధ్యం పనులను ఆయన పరిశీలించారు గ్రామంలో పూర్తిస్థాయిలో సందేశం చేయాలని ఎటువంటి చెత్తాచెదారం లేకుండా చూడాలని కోరారు. అనంతరం పాఠశాలను తనిఖీ చేసి మధ్యాహ్న భోజనం నాణ్యతంగా ఉండాలని ఆదేశించారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి ముల్మూరి తిరుపతి ఉన్నారు.

# గుండారం రిజర్వాయర్ కట్టపై పార్కు ఏర్పాటు చేయండి

**-సింగరేణి సి అండ్ ఎండిని కోరిన గ్రామస్తులు**

రామగిరి ప్రభాతవార్త :



కమాన్ పూర్ మండలం గుండారం రిజర్వాయర్ కట్టపై పార్కు ఏర్పాటు చేయాలని సింగరేణి ఎండి బలరాం నాయక్ కు శనివారం గుండారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ద్వారా వినతి పత్రం అందజేశారు. కాగా గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు ,తాజా మాజీ ఉపసర్పంచ్ రాచకొండ చంద్రమోళి, గ్రామ ప్రజలు పార్కు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు. దీంతో ఆ వినతిపత్రాన్ని సీనియర్ విలేఖరి జబ్బర్ ఖాన్ ద్వారా హైదరాబాదులోని సింగరేణి భవన్లో వినతి పత్రాన్ని అందజేశారు. దీనికిగాను సి అండ్ ఎండి సానుకూలంగా స్పందించారు. గతంలో గుండారం రిజర్వాయర్ వద్ద బతుకమ్మ ఘాటును సింగరేణి సంస్థ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని సీ ఎండి కి ఈ సందర్భంగా వివరించారు. ఒకవేళ గుండారం రిజర్వాయర్ పై ట్యాంక్ తో పాటు పార్క్ ఏర్పాటు చేస్తే కమాన్ పూర్ ప్రజలకు అనువుగా ఉంటుందని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. త్వరితగతిన నిధులు మంజూరు చేసి ఏర్పాటు చేయాలని కోరారు.

# సావిత్రి బాయి పూలే అవార్డుకు గ్రహీతకు సన్మానం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సావిత్రి బాయి పూలే అవార్డు గ్రహీత దేవి స్రవంతిని మాల మహానాడు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పసుల రామ్మూర్తి హాజరై అవార్డు గ్రహీతకు శాలువా కప్పి సన్మానించి, అభినందనలు తెలిపారు. కన్నాల మాజీ ఎంపిటిసిగా పని చేసి ప్రజలకు సేవ చేయడమే కాకుండా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొని ఉచితంగా పేద విద్యార్థులకు విద్య అందించి సహాయం చేయడంలో ముందుండే గొప్ప వనిత, భర్తకు తోడుగా నీడగా ఉండి తెలంగాణ ఉద్యమంలో పని చేసిన భార్యభర్తలిద్దరికి అవార్డు రావడం సంతోషకరమని అన ఆనరు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ దేవీ లక్ష్మినర్స య్య, మహిళా జిల్లా అధ్యక్షురాలు దేవ భారతి, జిల్లా మాజీ అధ్యక్షులు కోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ఆర దేవకర్ణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గంట బబిత, బీమరపు కోటేశ్వర్ రావు,



దేవి లచ్చన్న, శ్రీశైలం, రాష్ట్ర కార్యదర్శి గాదం శ్రీను, దాసరి వెంకన్న, యువ నాయకుడు గాదం శ్రీను తదితరులున్నారు.

## ఘనంగా అయ్యప్పపడిపూజ

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చిటిమెల్లి రంజిత్‌గుప్తా ఇంట్లో శ్రీఅయ్యప్పస్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్పస్వామి ఉత్స వమూర్తులకు పంచామృతాభిషేకాలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ పడిపూజలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని అయ్యప ్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, నాయకులు ఎంబేరి సత్యనా రాయణ చౌట్‌పల్లి మనోజ్, సా ్వమి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఘనంగా శని త్రయోదశి పూజలు..

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణంలోని శ్రీ శివపంచాయత్ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శనివారం శని త్రయోదశి పూజలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు లక్ష్మి నరసింహ స్వామి ఉపసకులు అరుట్ల పూర్ణచంద్ర చార్యులు శని త్రయోదశి ను వివరిస్తూ త్రయోదశి శనివారం నాడు వస్తే ఆ రోజును శని త్రయోదశిగా వ్యవహరిస్తారు. శని జన్మించిన తిథి కూడా త్రయోదశి అందుకనే శని త్రయోదశికి అంతటి విశిష్టత ఏర్పడింది అని ఈ రోజున శనికి ప్రత్యేకమైన పూజలు చేస్తే శని దోషాలైన ఏలినాటి శని, అష్టమశని.. తదితర దోషాల నుంచి విముక్తి లభిస్తుందని పెద్దలు తెలియజేసారు అలాగే శని త్రయోదశి నాడు ఏమి చేస్తే శని దేవుడు సంతృప్తి చెందుతాడు అంటే శనిదేవుడు అంటే చాలా మంది బయపడతారు. వాస్తవానికి శని దేవుడు చాలా మంచివాడు. అమ్మ నాన్నల ప్రేమను శని దేవుడు చూపిస్తాడు. శని భగవానుడు అంటే నీతి,న్యాయం,ధర్మబద్ధతకు కట్టుబడి ఉంటాడు. గోచారరిత్య శనిదేవుని అశుభ దృష్టి ఉన్నవారు భక్తితో కొలిచి ధర్మబద్దంగా జీవించే వారిని ఎలాంటి కీడు చేయకుండా కాపాడుతాడు. శని త్రయోదశి అంటే శనివారం రోజు త్రయోదశి తిథి ఉన్న రోజును శని త్రయోదశి అంటారు. ఆ రోజు స్వామి వారిని నువ్వులతో,నూనేతో నల్లని వస్త్రంతో అభిషేకం చేస్తే ఎంతో మంచిదని చెప్పుకొచ్చారు ఈ రోజున ఎలాంటి అభిషేకాలు చేయాలి అంటేశనీశ్వరుడికి నువ్వుల నూనెతో అభిషేకం చేయాలి. కుటుంబ,ఉద్యోగ,వ్యాపార,ఆరోగ్య ,కోర్టు కేసులు, శత్రువులు,రుణాలు నుంచి విముక్తుల్ని చేయాల్సిందిగా మొక్కుకుని నియమాలు పాటించాలి. శనీశ్వరుడి ఆలయం నుంచి బయటికు వెళ్ళేప్పుడు అక్కడ ఉన్న బిక్షగాల్లకు,పేదవారికి శక్తి కొలది ఆహార రూపంలో కాని ,వస్త్ర,ధన,వస్తు రూపంలో కాని దాన ధర్మాలు విరివిగా విశాల హృదయంతో చేస్తే మంచి ఫలితాలు దక్కుతాయి అని వివరించారు ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యులు భక్తులు పాల్గొని విజయవంతం చేశారు



## పశువైద్యాదికారిని కలిసిన యాదవ సంఘం సభ్యులు

**గొల్లపల్లి ప్రభాతవార్త :**



గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్ల గ్రామం లో గల పశువైద్యశాలకు నూతనంగా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన పశువైద్యాధికారి కాసారపు తిరుపతి గౌడ్ ను కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన యాదవ సంఘం కార్యవర్గసభ్యులు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ పశువులకు టీకాలు,నట్టల మందులు వేయించాలని ఎప్పటికప్పుడు పశువులు ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సంధ్య, యాదవ హక్కుల పోరాట సమితి గొల్లపల్లి మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి,యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల రాజు మల్లు, ఉపాధ్యక్షులు రాపాక రాజుమల్లు, కోశాధికారి జక్కుల మొండయ్య, కార్యవర్గ సభ్యులు దాసరి శ్రీను, జక్కుల కొమురెల్లి, సబ్బినవేనీ లింగయ్య, యాదవ సంఘం సభ్యులు జక్కుల చిలుకయ్య, దాసరి చంద్రయ్య, జక్కుల చంద్రయ్య మరియు సభ్యులు పాల్గొన్నారు

## ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ

**పెగడపల్లి, ప్రభాతవార్త:**



పెగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి బోయినపల్లి శాంతపురావు పాఠశాలకు రూ. 40 వేల విలువగల కప్యూటర్, ప్రింటర్ ను బహుకరణ చేశారు. పాఠశాల లో కంప్యూటర్ అవసరం ఉన్నదని పాఠశాల పూర్వపు విద్యార్థి శాంతపు రావు దృష్టికి పాఠశాల సిబ్బంది తీసుకెళ్లగా స్పందించి కంప్యూటర్, ప్రింటర్ ను తమ బంధువులు. పొనుగోటి శాంతపు రావు, పొట్లపల్లి నర్సింగరావు ద్వారా శనివారం అందజేశారు. శాంతపురావుకు ప్రధానోపాధ్యాయులు లలిత, ఉపాధ్యాయులు లచ్చయ్య, మాధవి, శంకరయ్య, శ్రవణ్ కుమార్, జ్యోతి, లక్ష్మణ్, శ్రీనివాస్, విజయకుమార్, వేణుగోపాల్, పరమేశ్వర్, సంజీవరెడ్డి, శ్రీధర్, మంజూభార్గవి, రమేష్,హైమ్మద్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ విప్ చేతుల మీదుగా టింబర్ డిపో ప్రారంభం

**బుగ్గారం ప్రభాతవార్త డిసెంబర్ 28 :**



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపులాపూర్ గ్రామంలో శనివారం నూతనంగా శ్రీ గాయత్రి టింబర్ డిపోను ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా డిపో యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు



## ఎంపీఓ శ్రీనివాస్ కు ఘన సన్మానం ఎంపిఓల సంఘం జిల్లా అధ్యక్షుడుగా ఎన్నిక

**ఎండపల్లి ,ప్రభాతవార్త:**

ఎంపిఓల సంఘం జిల్లా అధ్యక్షుడిగా వెల్గటూర్ మండలం ఎంపీఓ జక్కుల శ్రీనివాస్ ఎన్నికైన సంధర్భంగా శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎండపల్లి మండల ఉపాధి హామీ సహాయకులు ఎంపీఓ జక్కుల శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మండల పంచాయతి అధికారిగా ఉమ్మడి మండలంలోని అధికారులను సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ మండలాన్ని అభివృద్ధి పథంలో నిలిపారని, వారి సేవలకు గుర్తింపు గా జిల్లా అధ్యక్షునిగా ఎన్నిక కావడం హర్షణీయం అని అన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



## ధర్మారంలో ఘనంగా పడిపూజ మహోత్సవం

**ధర్మారం ప్రభాతవార్త :**

పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలంలో ధర్మారంలో అయ్యప్ప స్వామి ఆలయ వ్యవస్థాపకుడు తాటి పెల్లి సునీత ఈశ్వర్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మెట్ల పూజ ఉదయం గోపూజ, అష్ట దృవ గణపతి, హోమం, మహాభిషేకం, కనకాభిషేకం, పుష్పాలంకరణ, అయ్యప్ప గురు స్వామి, ఉన్ని కృష్ణ నంబుద్రి శబరిమల సహాయక అర్చకులు ఆధ్వర్యంలో కార్యక్రమలు నిర్వహించబడినవి.ఈ సందర్భంగా ధర్మపురి నియోజకవర్గం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈరోజు అల్పాహార దాతగా సహకరించి, అనంతరం అన్నదాన కార్యక్రమంలో అయ్యప్ప స్వాముల తో కలిసి భిక్షలో పాల్గొన్నారు. అనంతరం ఆంజనేయ రథోత్సవ ఊరేగింపు లో అయ్యప్ప స్వామి పేట తల్లి ఆటలు నృత్యాలు పాటలతో మహిళలు కోలాటాల నృత్యాలతో వైభవంగా ఊరేగింపులో అయ్యప్ప స్వామి, సన్నిధానంలో

# కేంద్ర మంత్రి బండి సమక్షంలో బీజేపీలో చేరికలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ సమక్షంలో మల్కాపూర్ తాజామాజీ గ్రామ సర్పంచి గొట్టె పోశయ్య జ్యోతి, గ్రామ ప్రజాప్రతినిధులు బిజెపిలో చేరారు. శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మల్కాపూర్ వార్డ్ మెంబర్స్ జాడి అశోక్, కటకం రాజు, సుధగోని రాజేశం గౌడ్, ఆటో యూనియన్ అధ్యక్షుడు, మాజీ వార్డ్ మెంబర్ గంట మోహన్ లతో పాటు కాంగ్రెస్ బీఆర్ఎస్ కు చెందిన 40 కార్యకర్తలు కాషాయతీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ కేంద్రమంత్రి బండి సంజయ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు కదార్ల రతన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కరీంనగర్ నగర పాలక సంస్థ 28వ డివిజన్ అశోక్ నగర్ బిజెపి నేత గొట్టిముక్కల ఉమరాణివెంకటరమణ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంవత్సర



నూతన క్యాలెండర్ ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పార్లమెంట్ కార్యాలయంలో ఆవిష్కరించారు.



# అల్ఫోర్స్ లో ఘనంగా బాల్ కి ఖేల్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** క్రీడల ద్వారా విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు విజయాల పట్ల అవకాశాలు మెరుగుపడతాయని, సమాజంలో ఉత్తమమైన స్థానంలో స్థిరపడేదందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని భగత్ నగర్ అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో బాల్ ఖేల్ క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగం ఎంత ప్రాముఖ్యమైందో క్రీడారంగం అంతే ప్రాముఖ్యమైనదన్నారు. క్రీడారంగంలో నైపుణ్యం పొందినటువంటి విద్యార్థులకు విద్యారంగంలో విజయ అవకాశాలు చాలా సులభతరంగా ఉంటాయని తెలిపారు.. మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటారని అభిప్రాయపడుతూ ప్రతి విద్యార్థి తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను చాలా సులభంగా సాధన చేయాలంటే క్రీడలలో పాల్గొనాలని చెప్పారు. నేటి భారతదేశ క్రీడా భారత్ గా అభివృద్ధిచెందడం జరుగుతుందన్నారు. అదేవిధంగా క్రీడారంగానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలను ఇస్తున్నదని గుర్తు చేశారు. ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయిలో నిర్వహించబడేటువంటి వివిధ పోటీలలో పాల్గొని తమ ప్రతిభ చాటుతున్నారని, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల స్థాయి, జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనేందుకు శిక్షణతో పాటు తగిన వనరులను కల్పిస్తున్నామని చెప్పారు. అత్యుత్తమ ప్రదర్శన విద్యార్థులకు త్వరలో బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని ఆయన చెప్పారు. ఉత్సవాలలో భాగంగా విద్యార్థులకు స్కిప్పింగ్, ఖోఖో, వాలీబాల్, రన్నింగ్, చెస్, క్యారమ్స్ తదితర వినోదాత్మక క్రీడా పోటీలు నిర్వహించి విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. విద్యార్థుల క్రీడా స్ఫూర్తి క్రీడా పోటీలకు వన్నెతెచ్చింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయమ ఉపాధ్యాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలి





మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా ఎస్పి పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏవిధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదలైన అంశాలపై పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ.... గడిచిన 12 నెలల్లో పోలీస్ స్టేషన్ల యొక్క పనితీరును, కేసుల చేదనలో సాధించిన పురోగతిని అంచనా వేసుకుంటూ రానున్న సంవత్సరంలో మరింత దృఢ నిశ్చయతో పనిచేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. డిఎస్పి లు, సి. ఐ లు తమ పరిధిలో ఉండే పోలీస్ స్టేషన్ లలో నమోదైన వివిధ రకాల కేసులు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత ఎస్.ఐలకు కేసుల దర్యాప్తు కు సంబంధించి సూచనలు ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే దిశగా కృషి చేసి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పటిష్ట బందోబస్త్, పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా చూడాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ నిరంతరం కృషి చేసిన అధికారులు మరియు సిబ్బందికి అభినందనలుసమర్థవంతంగా విధులు నిర్వహించి జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేసిన జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బందికి కృషి అభినందనీయమని ఇదే స్ఫూర్తితో రానున్న సంవత్సరంలో కూడా మరింత రెట్టింపు ఉత్సాహంతో విధులు నిర్వహిస్తూ శాంతిభద్రతల పరిరక్షణ నేర నివారణ నేరచేదినే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగ 2024 సంవత్సరం లో విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, శాంతి భద్రతల పరిరక్షణ విషయం లో మరియు జిల్లాలో జరిగిన కొన్ని సంఘటనలలో త్వరితగతిన కేసులను ఛేదించి నిందితులను అరెస్ట్ చేసినందుకు గా ను అధికారులకు , సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ యొక్క సమావేశంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు ,డిఎస్పి లు రవీంద్ర కుమార్, రాములు , రంగా రెడ్డి , డి సి ఆర్ బి , ఎస్ బి ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరిఫ్ అలీ ఖాన్, మరియు సి.ఐ లు వేణుగోపాల్,రామ్ నరసింహారెడ్డి,రవి,సురేష్ ,నిరంజన్ రెడ్డి, ఆర్ ఐ కిరణ్ కుమార్ మరియు ఎస్.ఐ లు, డి సి ఆర్ బి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# గుండారం రిజర్వాయర్ కట్టపై పార్కు ఏర్పాటు చేయండి



సింగరేణి సి అండ్ ఎండిని కోరిన గ్రామస్తులు

**రామగిరి ప్రభాతవార్త :** కమాన్ పూర్ మండలం గుండారం రిజర్వాయర్ కట్టపై పార్కు ఏర్పాటు చేయాలని సింగరేణి ఎండి బలరాం నాయక్ కు శనివారం గుండారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ద్వారా వినతి పత్రం అందజేశారు. కాగా గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు ,తాజా మాజీ ఉపసర్పంచ్ రాచకొండ చంద్రమౌళి, గ్రామ ప్రజలు పార్కు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు. దీంతో ఆ వినతిపత్రాన్ని సీనియర్ విలేఖరి జబ్బర్ ఖాన్ ద్వారా హైదరాబాదులోని సింగరేణి భవన్లో వినతి పత్రాన్ని అందజేశారు. దీనికిగాను సి అండ్ ఎండి సానుకూలంగా స్పందించారు. గతంలో గుండారం రిజర్వాయర్ వద్ద బతుకమ్మ ఘాటును సింగరేణి సంస్థ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని సి ఎండి కి ఈ సందర్భంగా వివరించారు. ఒకవేళ గుండారం రిజర్వాయర్ పై ట్యాంక్ తో పాటు పార్క్ ఏర్పాటు చేస్తే కమాన్ పూర్ ప్రజలకు అనువుగా ఉంటుందని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. త్వరితగతిన నిధులు మంజూరు చేసి ఏర్పాటు చేయాలని కోరారు.

# ట్రెంచ్ కటింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**మంథని ప్రభాత వార్త** వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి ఎన్.హెచ్ 163 జీ నిర్మాణానికి సేకరించిన భూములలో ట్రెంచ్ కటింగ్ పనులు త్వరగా పూర్తి చేసి జాతీయ రహదారి అథారిటీ అప్పగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలంలోని కన్నాల, పందులపెల్లి గ్రామాలలో ట్రెంచ్ కటింగ్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంచిర్యాల వరంగల్ ఖమ్మం జిల్లాలను కలిపే 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే సేకరించిన భూమిని జాతీయ రహదారుల అథారిటీ అప్పగించామని, మంథని మండలం కన్నాల, పందులపెల్లి గ్రామాలలో ట్రెంచ్ కటింగ్ పనులను ప్రారంభించిందని, భూములలో ట్రెంచ్ పనులను సకాలంలో పూర్తి చేసి, జాతీయ రహదారి నిర్మాణ పనులు సజావుగా జరిగేందుకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జాతీయ రహదారి కింద సేకరించిన భూములలో ఎటువంటి పంటలు సాగు చేయరాదని రైతులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని తహసిల్దార్ రాజయ్య, సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# జనవరి 1 నుంచి ఆన్ లైన్ ద్వారా అధికారులు సెలవు దరఖాస్తులు సమర్పించాలి

**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** జనవరి 1 నుంచి ఆన్ లైన్ ద్వారా అధికారులు సెలవు దరఖాస్తులు సమర్పించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఈ హెచ్ ఆర్ ఎం పోర్టల్ ద్వారా సెలవు మంజూరు దరఖాస్తుల నమోదుపై ఉద్యోగులకు నిర్వహించిన శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రభుత్వ శాఖల పరిధిలో పనిచేసే అధికారులు, సిబ్బంది తమ సెలవు దరఖాస్తులను నూతన సంవత్సరం నుంచి ఆన్ లైన్ పోర్టల్ ద్వారా మాత్రమే సమర్పించాలని స్పష్టం చేశారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు తమ పరిధిలోని ఈఆఫీస్ లాగిన్ ఐడి వినియోగించుకుని ఉద్యోగుల జాబితా, వివరాలను అప్ డేట్ చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

